



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 155 | కర్నూలు | శుక్రవారం, ఆగస్టు 15, 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi






# వైసీపీని కుమ్మేసిన కూటమి..


## రెండు స్థానాల్లోనూ విజయ కేతనం..

కడప:(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఉత్కంఠ రేపిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలకు తెరపడింది. నువ్వా...నేనా అంటూ.. రసవత్తరంగా సాగిన ఎన్నికల సమరానికి ఓటర్లు స్వస్తి పలికారు. మాటల యుద్ధాలు.. సవాళ్లకు ప్రతి సవాళ్లు.. ఘర్షణల మధ్య సాగిన ఎన్నికలకు ప్రజలు తీర్పు వెలువరించారు. ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై టీడీపీకి ప్రజలు నీరాజనం పట్టారు. 30 సంవత్సరాల తర్వాత పులివెందుల గడ్డపై టీడీపీ తన సత్తా చాటుతూ విజయభేరి మోగించింది. అలాగే ఒంటిమిట్టలోనూ.. టీడీపీ భారీ విజయం సొంత చేసుకుంది. అయితే ప్రస్తుతం జరిగింది జడ్పీటీసీ ఉపఎన్నిక మాత్రమే. ఏడాది మాత్రమే పదవీ కాలం ఉంటుంది. అయినా రాజకీయ పార్టీలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం చేశాయి. అందుకే ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పోటాపోటీగా సాగిన పులివెందుల ఉపఎన్నిక స్థానాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. మాజీ సీఎం సొంత గడ్డపై టీడీపీ తన జెండా ఎగరవేసింది. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికల్లో ప్రజలు ప్రజా ప్రభుత్వానికి ఓటు వేశారు. ఈ మేరకు జడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో 30 ఏళ్ల తర్వాత పులివెందుల గడ్డపై ఆమె విజయభేరి మోగించారు. టీడీపీ ప్రస్థానంలో.. పులివెందుల ఉపఎన్నిక విజయం







ఒక మైలురాయిగా చెప్పుకోవచ్చని అనడంలో అతిశయోక్తి లేదు. ఇక, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. రెండు రౌండ్లలో కలిపి వైసీపీ అభ్యర్థి సుబ్బారెడ్డికి 6,351 ఓట్లు రాగా.. టీడీపీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డికి 12,505 ఓట్లు వచ్చాయి. టీడీపీ మెజారిటీ 6,154కు చేరింది. ఒంటిమిట్టలో టీడీపీ గెలవడంతో ఆ పార్టీ నేతలు టపాసులు కాల్చి సంబురాలు చేసుకుంటున్నారు. అయితే, కడప పాలిటెక్నిక్ కళాశాలలో ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరిగింది. ఒంటిమిట్ట జడ్పీటీసీ కౌంటింగ్‌కు పది టేబుళ్లు ఏర్పాటు చేశారు. రెండు రౌండ్లలో ఒంటిమిట్ట జడ్పీటీసీ కౌంటింగ్ పూర్తి అయింది. ఒక్కో టేబుల్‌పై 1,000 ఓట్లు లెక్కించేలా ఏర్పాట్లు చేశారు. అయితే, ఎన్నికలు ఏకపక్షంగా జరిగాయని ఆరోపిస్తూ కౌంటింగ్‌ను వైసీపీ నేతలు బహిష్కరించారు. అయితే, రెండు చోట్లా టీడీపీ ఘన విజయంపై సీఎం చంద్రబాబు స్పందించారు. కడప జిల్లా టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశామని ఆయన ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాయి కాబట్టి.. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాగే ఒంటిమిట్ట గెలుపుపైనా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్నికల్లో కష్టపడి టీడీపీకి ఘన విజయాన్ని సాధించిన ప్రతి టీడీపీ నాయకుడు, కార్యకర్తకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు.



# దేశ ఐక్యతలో.. ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : పవన్ కళ్యాణ్

అమరావతి:(శ్రీచక్ర) స్వాతంత్ర్య దినోత్స వానికి సన్నద్ధమైన దేశ ప్రజలందరికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హృద యపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన స్వతంత్ర ప్రజాస్వామ్య సౌధం మన దేశమని కొనియా డారు. మువ్వన్నెల జెండా సగర్వంగా రెపరెపలాడుతోంది అం టే ఆ త్యాగధనుల ఆత్మార్పణల ఫలి తమే అని గుర్తు చేశారు. దేశ ఐక్యత, శాంతిసౌభాగ్యాల సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములం కావా లని పవన్ కళ్యాణ్ సూచించా రు. నుదిటి సిందూరం చూసి కాల్చి చంపేసే ఉగ్ర మూకలను తుదముట్టించామని తెలిపారు. వారిని పెంచి పోషిస్తున్న ముష్కరులను అన్ని విధాలుగా కట్టడి చేసే శక్తి సామర్థ్యాలు మనకు ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు. రక్షణ , అంతరిక్ష రంగాల్లో అభేద్యమైన స్థాయికి మన భారత దేశం చేరుతున్నందుకు ప్రతి ఒక్కరం గర్విద్దామని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దృఢ నాయకత్వంలో రక్షణపరంగానే




కాకుండా ఆర్థికంగా పటిష్ట స్థితిలో ఉంటూ.. అంతర్జాతీయంగా మూడో స్థానానికి చేరువయ్యామని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ సమగ్రతకు, సార్వ భౌమత్వానికి ఎట్టి పరిస్థితుల్లో భంగం కలగకుండా ఒకే తాటిపై ఉండటం మన బాధ్యతని పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు.

# పంచ రథోత్సవంపై శ్రీ ప్రహ్లాద రాయలు

## శ్రీ మఠంలో సర్వ సమర్పణ మహోత్సవం


## మంత్రాలయంలో ముగిసిన సప్త రాత్రోత్సవాలు








మంత్రాలయం, ఆగస్టు 14,(శ్రీచక్ర) : ప్రసిద్ధ ధార్మిక క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో శ్రీ ప్రహ్లాద రాయలను పంచ రథోత్సవంపై వైభవంగా ఊరేగించారు. శ్రీరాఘవేంద్రస్వామి354వ సప్తఆరాధన మహోత్స వాలు ముగింపు సందర్భంగా గురువారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ఆధ్వర్యంలో, సర్వ సమర్పణ మహోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీ మంచాలమ్మకు ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్నికి విశేష పూజలు చేసి, స్వర్ణ కవచాలు, ప్రత్యేక పూలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. సంస్థాన పూజల్లో భాగంగా శ్రీ మూల రామ దేవతలకు విశేషఅభిషేక పూజలు చేసి దూప దీప నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. మృత్తిక బృందావనాన్ని స్వర్ణ పల్లకిలో ఉంచి మఠం ప్రాకారంలో ఘనంగా నిర్వహించారు. సాయంత్రం మఠం ప్రాకారంలో ఉత్సవ మూర్తిని వెండి, బంగారు, నవరత్న రథోత్సవాలపై ఉంచి ఘనంగా ఊరేగించారు. సప్త ఆరాధన మహోత్సవాలు ముగింపు సందర్భంగా సర్వ సమర్పణోత్సవం వేడుకలు సందర్భంగా ఏడు రోజుల పాటు శ్రీ ప్రహ్లాద రాయలకు నిర్వహించిన స్వర్ణ పల్లకి, ప్రభాత, రజిత మంటపోత్సవం, సింహ వాహనం, గజ వాహనం, అశ్వ వాహనాలను అన్నింటినీ ప్రత్యేకంగా అలంకరించిన కొయ్య రథోత్సవంలో అధిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మఠం ప్రాకారంలో శ్రీ ప్రహ్లాద రాయలను అశేష భక్తుల హర్షధ్వనుల నడుమ, మేళ తాళాలు మధ్య వైభవంగా ఊరేగించారు. కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ రాజా ఎస్ గిరియాచార్యులు, ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్లు వెంకటేష్ జోషి ఎస్కే శ్రీనివాసరావు, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ప్రిన్సిపాల్ వాదిరాజాచార్, ఇంజనీర్ సురేష్ కోనాపూర్, ప్రకాష్ స్వామి, ద్వార పాలక అనంత ఆచార్, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, కుర్డీ జయతీర్థాచార్, మీడియా ఇన్ చార్జ్ శ్రీనిధి తదితర మఠం అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.





# 65లక్షల ఓటర్ల సమాచారం ఇవ్వాలి.. ఈసీకి 'సుప్రీం' ఆదేశం..!

న్యూఢిల్లీ(శ్రీచక్ర) : బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సవరణకు సంబంధించిన వివాదంపై ఎన్నికల కమిషన్ సుప్రీంకోర్టుకు గురువారం తన వాదలను సమర్పించింది. పలు నిర్ణయాలు తీసుకునే అధికారం తమకు ఉందని ఈసీ పేర్కొంది. చనిపోయిన, వలస వచ్చిన, బదిలీ అయిన ఓటర్ల జాబితాను సుప్రీంకోర్టుతో పంచుకునేందుకు ఈసీ అంగీకరించింది. ఈ సందర్భంగా ఈ నెల 19 వరకు ఓటర్ల జాబితా నుంచి తొలగించబడిన 65లక్షల మంది ఓటర్ల గుర్తింపును బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు ఈసీని ఆదేశించింది. ఆగస్టు 22 నాటికి సమ్మతి నివేదికను సమర్పించాలని సూచించింది. విచారణ సందర్భంగా రాజకీయ ద్వేషపూరిత వాతావరణంలో పని చేస్తున్నప్పటికీ..



వివాదాస్పదం కానీ నిర్ణయం ఏదీ లేదని ఈసీ పేర్కొంది. రాజకీయ పార్టీల మధ్య సంఘర్షణలో చిక్కుకున్నామని.. వారు గెలిస్తే ఎంపీఎంలు మంచివని అంటారని.. లేకపోతే నిందలు వేస్తారని ఆరోపించింది. ఓటర్ల ప్రత్యేక సవరణ నేపథ్యంలో బిహార్‌లో దాదాపు 6. 5కోట్ల మంది ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని ఎన్నికల సంఘం తెలిపింది. అయితే, చనిపోయిన, వలసవచ్చిన, బదిలీ ఓటర్ల వివరాలను ఎందుకు చెప్పడం లేదని ఈసీని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. డిస్‌ప్లే బోర్డులు, వెబ్‌సైట్‌లో ఈ పేర్లను ఎందుకు అందుబాటులో ఉంచలేరని నిలదీసింది. దాంతో బాధితులు 30 రోజుల్లో దిద్దుబాటు చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని.. చనిపోయిన, బదిలీ అయిన, వలస వెళ్లిన వ్యక్తుల జాబితాను రాజకీయ పార్టీలకు ఇచ్చామని ఈసీ సర్వోన్నత న్యాయసానికి తెలిపింది. దీనికి న్యాయస్థానం స్పందిస్తూ పౌరుల హక్కులు రాజకీయ పార్టీల కార్యకర్తలపై ఆధారపడి ఉండకూడదని తాము కోరుకుంటున్నామని పేర్కొంది. డిస్‌ప్లే బోర్డులు, వెబ్‌సైట్‌లో పేర్లను ప్రదర్శించడం వల్ల అనుకోకుండా జరిగిన తప్పులను సరిదిద్దుకునే అవకాశం లభిస్తుందని.. ఈ విషయంలో సదరు ఓటర్ల కోసం పబ్లిక్ నోటీసు జారీ చేసే విషయాన్న పరిశీలించాలని ఈసీకి సూచించింది.

# సంపాదకీయం

## డాగ్ డ్రామాలకు తెరపడినట్టేనా

సుప్రీంకోర్టు తీర్పు ఒక్కటే దేశంలో పెద్ద డ్రామాకు కారణమైపోయిందిదేశరాజధాని ఢిల్లీలో ఒక్క వీధి కుక్క కూడా కన్పించరాదని, షెల్టర్ హోమ్‌లకు తరలించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రకంపనలు రేపుతున్నాయి. జంతు ప్రేమికులతో పాటు పలువురు సెలబ్రిటీలు సుప్రీం నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. ఇది ఆచరణ సాధ్యం కాదన్నారు మాజీ కేంద్ర మంత్రి మేనకాగాంధీ.కుక్క కాట్లు దడ పుట్టిస్తున్న వైనంపై మరోసారి చర్చ మొదలైంది. దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు దిల్లీ ప్రభుత్వానికి ఇచ్చిన ఆదేశాలతో ఈ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. దేశ రాజధాని దిల్లీలో దాదాపు 55వేలకుపైగా వీధి కుక్కలు ఉండగా, 5వేల వీధికుక్కల కోసమే షెల్టర్ల ఏర్పాటుకు సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చింది. దీంతో 8 వారాల్లోగా డాగ్ షెల్టర్లను ఏర్పాటుచేసే పనిని దిల్లీ మున్సిపల్ వ్యవహారాల విభాగం మొదలుపెట్టింది. కోపంతో, అహేతుకంగా సుప్రీంకోర్టు ఈ ఆదేశాలను ఇచ్చిందని జంతుహక్కుల కార్యకర్త, బీజేపీ నాయకురాలు మేనకాగాంధీ విమర్శించారు . తీర్పు ఏమంటుందో కూడా చదవకుండానే కొందరు సెలబ్రిటీలు "ఓహ్ మై గాడ్? డాగీ లవర్స్, రైజ్ అండ్ ప్రొటెస్ట్!" మోడ్‌లోకి వెళ్లిపోయారు. తీర్పు ఏమిటంటే? ఢిల్లీ ఔఅఖీ పరిధిలో వీధి కుక్కలను సురక్షితంగా ప్రత్యేక షెల్టర్లలో ఉంచండి. రోడ్ల మీద తిరగనివ్వకండి. అంతే! కానీ వీరి రియాక్షన్ చూస్తే, సుప్రీంకోర్టు "ఇవన్నీ ఎగుమతి చేసి మంగళగ్రహానికి పంపించాలి" అన్నట్లుంది.ఇన్స్టాగ్రామ్ స్టోరీస్, ట్విట్టర్ థ్రెడ్స్, ఫోటోషూట్‌లతో కుక్కల పట్ల తమ "దయ"ని ఎగుమతి చేస్తూ ఉన్నారు. ఎవరో ఒకరు కాఫీ మగ్ పట్టుకుని, పక్కన ఫ్లఫీ కుక్కతో "స్టాప్ కేనైన్ క్రైమ్" అని హ్యాష్‌ట్యాగ్? మరొకరు బ్లాక్ అండ్ వైట్ సెల్ఫీతో "డాగ్స్ ఆర్ పీపుల్ టూ" అంటూ పోస్ట్? ఇంకొకరు ఏకంగా "రేపిస్టుల్ని వదిలేస్తారు, కుక్కల్ని మాత్రం?" అనే హ్యాష్‌ట్యాగ్ వేసి రివల్యూషనరీగా ఫీల్ అవుతున్నారు.ఇళ్లలో పెంచుకునే కుక్కలకే ఈ స్థాయి జాగ్రత్తలు ఉంటే, వీధికుక్కల పరిస్థితి ఎలా ఉంటుందో అందరికీ తెలుసు. పిల్లల్ని స్కూల్‌కు పంపేటప్పుడు, ఉదయం జాగింగ్‌కి వెళ్లేటప్పుడు, లేదా పేపర్ తీసుకురావడానికి బయటకు వస్తే, ఒక్కసారిగా "బౌ? బౌ? బౌ?" అంటూ 6 మంది గుంపుగా చుట్టేస్తే వచ్చే ఫీల్‌కి ఈ స్టైల్-పోస్ట్‌లో చోటు ఎక్కడ?"రోడ్డుపై కుక్కలకు ఆహారం పెడితే ఎందుకు ఇంటికి తీసుకెళ్లి పెట్టరని?" ఈ ప్రశ్న విన్న వెంటనే చాలామంది సెలబ్రెటీల నోటి వెంట మాట రాదు.. "ఓ? ఆ? మా ఇంట్లో స్పేస్ లేదు".. "మేము లవ్ చేస్తాం కానీ హ్యాండిల్ చేయలేం" అంటారు. ఇంకొందరు "ఫ్లాట్స్‌లో పెట్స్ ఆలౌడ్ కాదు" ఇలా సమాధానమిస్తారు. మొత్తానికి వీరందరికీ కుక్కల మీద ప్రేమ ఉంది, కానీ రిమోట్ కంట్రోల్ ప్రేమ.. దూరం నుంచే ఫీల్ అవ్వాలి.ఈ డాగ్-డ్రామా చూస్తుంటే, వీధికుక్కల సమస్య కన్నా వీధి సెలబ్రిటీల సమస్య ఎక్కువగా ఉంది అనిపిస్తుంది. కుక్కల్ని నిజంగా ప్రేమిస్తే? ఒక్కొక్కరు నాలుగు కుక్కలు దత్తత తీసుకుంటే ఔఅఖీలోని సమస్య సాల్వ్ అయిపోతుంది. కానీ అలా చేయటానికి ఎవరికీ టైమ్ లేదు. కుక్కల కోసం కన్నీరు కార్చటానికి మాత్రం టైమ్ కేటాయిస్తారు? ఎందుకంటే అది కెమెరా ఫ్రెండ్లీ కాబట్టి!భారత రాజ్యాంగం చాలా మహోన్నతమైంది. అది మూగజీవాలు, జంతువుల పరిరక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. జంతువుల సంక్షేమం, పరిరక్షణతో పాటు, వాటికి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలకు కేటాయిస్తున్నామని రాజ్యాంగంలోని ఆర్టికల్ 246(3) చెబుతోంది. యానిమల్ బర్త్ కంట్రోల్ (ఃఅ) కార్యక్రమం ద్వారా వీధి కుక్కల నియంత్రణకు స్థానిక సంస్థలు చర్యలు చేపట్టాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 (డబ్ల్యూ), ఆర్టికల్ 246 అంటున్నాయి.''కుక్క కాటు కేసులు దేశంలో పెరిగిపోతుండటం ఆందోళనకర అంశం. దీనివల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. తీవ్రమైన భయాన్ని వీధి కుక్కలు సృష్టిస్తున్నాయి. ఈ పరిస్థితిని ఆపాలి. దిల్లీ, జాతీయ రాజధాని ప్రాంతం (ఔఅఖీ)లోని వీధి కుక్కలను పట్టుకొని, ప్రత్యేకమైన డాగ్ షెల్టర్లకు తరలించాలి. ఇందుకోసం దిల్లీ మున్సిపల్ విభాగం 5వేల డాగ్ షెల్టర్లను 8 వారాల్లోగా ఏర్పాటు చేయాలి. కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు చేసేందుకు అవసరమైన మానవ వనరులను, పశు వైద్యులను సమకూర్చుకోవాలి. డాగ్ షెల్టర్లు వేదికగా దీర్ఘకాలం పాటు కుక్కల పోషణ కోసం ఏర్పాట్లు చేయాలి. ఆసక్తి కలిగిన వారికి వాటిని దత్తత ఇచ్చే ప్రణాళికలను సైతం సిద్ధం చేసుకోవాలి" అని తాజాగా సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.మనదేశంలో నిత్యం ఎంతోమందిని వీధికుక్కలు కరుస్తున్నాయి. అవి కరవడంతో కొందరు రేబిస్ వ్యాధి బారినపడుతున్నారు. మరికొందరు సకాలంలో చికిత్స అందక చనిపోతున్నారు. పలువురు తీవ్ర గాయాలతో సతమతం అవుతున్నారు. 2022 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం మధ్యకాలంలో భారత్‌లో దాదాపు 89 లక్షలకుపైగా కుక్క కాటు కేసులు నమోదయ్యాయి. 2022లో 21.8 లక్షలు, 2023లో 30.5 లక్షలు, 2024లో 37.1 లక్షల కుక్క కాటు కేసులు నమోదవడం గమనార్హం. అంటే ఈ కేసులు ఏటా పెరుగుతూపోయాయి. ఆ మూడేళ్లలో దేశంలో ఏకంగా 45 శాతం మేర కుక్కకాటు ఘటనలు పెరిగాయి.

## తుంగభద్ర మఠంలో ఉత్సవ మూర్తి మహా రథోత్సవం



మంత్రాలయం,ఆగస్టు 14,(శ్రీచక్ర ) :మంత్రాలయం మండల పరిధిలోని అనుమంత్రాలయంగా పేరు గాంచిన (తుంగభద్ర గ్రామం)లోని శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో 354 వ సప్త ఆరాధన మహోత్సవాలు ఘనంగా జరిగాయి. గురువారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, ఉత్సవాల్లో భాగంగా, మహా రథోత్సవం వేడుకలు పురస్కరించుకుని శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనాన్నికి విశేష పూజలు నిర్వహించారు. అంతకు ముందు తుంగభద్ర గ్రామంలోని శ్రీ మఠం చేరుకున్న పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులకు, మఠం మేనేజర్ కుర్ది నాగేష్ ఆచార్ ఘనంగా స్వాగతం పలికారు. పీఠాధిపతులు శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనాన్నికి విశేష పూజలు చేసి మంగళహారతి ఇచ్చి , వసంతోత్సతవం నిర్వహించారు. అనంతరం మహా రథోత్సవంలో ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను ఆశీనులను చేసి మఠం ఆవరణంలో అశేష భక్తులు, గ్రామ ప్రజల మధ్య ఘనంగా ఊరేగించారు. కార్యక్రమంలో మఠం అధికారులు, అర్చకులు, సిబ్బంది



పాల్గొతుంగభద్ర మఠంలో ఉత్సవ మూర్తి మహా రథోత్సవంమంత్రాలయం,ఆగస్టు 14,(శ్రీచక్ర ) :మంత్రాలయం మండల పరిధిలోని అనుమంత్రాలయంగా పేరు గాంచిన (తుంగభద్ర గ్రామం)లోని శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో 354 వ సప్త ఆరాధన మహోత్సవాలు ఘనంగా జరిగాయి. గురువారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, ఉత్సవాల్లో భాగంగా, మహా రథోత్సవం వేడుకలు పురస్కరించుకుని శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనాన్నికి విశేష పూజలు నిర్వహించారు. అంతకు ముందు తుంగభద్ర గ్రామంలోని శ్రీ మఠం చేరుకున్న పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులకు, మఠం మేనేజర్ కుర్ది నాగేష్ ఆచార్ ఘనంగా స్వాగతం పలికారు. పీఠాధిపతులు శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనాన్నికి విశేష పూజలు చేసి మంగళహారతి ఇచ్చి , వసంతోత్సతవం నిర్వహించారు. అనంతరం మహా రథోత్సవంలో ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను ఆశీనులను చేసి మఠం ఆవరణంలో అశేష భక్తులు, గ్రామ ప్రజల మధ్య ఘనంగా ఊరేగించారు. కార్యక్రమంలో మఠం అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.న్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యుత్ సిబ్బందికి గాయాలు

మంత్రాలయం ,ఆగస్టు 14, (శ్రీచక్ర) : రోడ్డు ప్రమాదంలో విద్యుత్ సిబ్బంది కి గాయాలైన సంఘటన గురువారం వెలుగు చూసింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం అనంతరం ఎమ్మిగనూరు కు ద్విచక్ర వాహనంపై మాధవరం గ్రామ లైన్ మెన్ భీమయ్య, చిలకలడోణ రషీద్ లు బయలుదేరగా అయ్యప్ప స్వామి ఆలయం వద్ద జాతీయ రహదారి పై పడిన గుంతను గమనించని వారు గుంతలో పడడంతో గాయాలు అయ్యాయి. సిబ్బందికి సమాచారం ఇవ్వగా హుటాహుటీన బయలు దేరిన కలుదేవకుంట గ్రామ లైన్ మెన్ ప్రదీప్, బసాపురం లైన్ మెన్ చాంద్ బాషా లు ద్విచక్ర వాహనంపై వస్తూ అదే గుంతలో పడి ఒక్కొక్కరికి ఒక్కో కాలు విరిగింది. ప్రస్తుతం వారు ఇరువురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.






జాతీయ రహదారి నిర్వహణ లోపం వల్ల వాహన దారులు ప్రమాదాలకు గురి అవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా హైవే అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని వాహన దారులు కోరుతున్నారు.

## నీటి వనరుల సంరక్షణతోనే భూగర్భ జలాలు పెరుగుతాయి

**సమర్థ నీటి నిర్వహణతో కరవును తరిమేయవచ్చు**
**సాగునీటి శాఖలో ఇంజనీరింగ్ వ్యవస్థను రీ-స్ట్రక్చర్ చేస్తాం**
**నీటి నిర్వహణలో సాగు నీటి సంఘాల భాగస్వామ్యం ఉండాలి**
**నీటి నిర్వహణపై జిల్లాలకు రేటింగ్ ఇస్తాం**
**ఉత్తరాంధ్ర, వెలుగొండ, గాలేరు-నగరి సుజల స్రవంతిపై దృష్టి**
**సాగునీటి సంఘాలు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్**






అమరావతి, ఆగస్టు 14: నీటి వనరులను పూర్తి స్థాయిలో సంరక్షించినప్పుడే భూగర్భజలాలు పెరుగుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి సాగు నీటి సంఘాలు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి నిర్వహణ, చివరి భూములకు నీరందించడం, సమర్థ నీటి వినియోగం వంటి అంశాలపై చర్చించారు. పాలకొల్లు నుంచి మంత్రి నిమ్మల రామా నాయుడు ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."సమర్ద నీటి నిర్వహణతో రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో నీటిని నిల్వ చేసుకోగలిగాం. రిజర్వాయర్లు, బ్యారేజీల్లో మొత్తంగా కలిపి 82.29 శాతం మేర నింపుకోగలిగాం. ఎగువన నుంచి వస్తున్న వరదతో పాటు.. రాష్ట్రంలో పడుతున్న వర్షపు నీటిని సమర్ధంగా రిజర్వాయర్లకు మళ్లించడంలో ప్రభుత్వం సక్సెస్ అయింది. హంద్రీ-నీవా ద్వారా రాయలసీమలో ప్రాజెక్టులు నింపాం. ఇకపై వెలుగోడు, ఉత్తరాంధ్ర, గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులపై దృష్టి సారిస్తాం. నీటిని ఒడిసి పట్టి ప్రాజెక్టులను ఏ విధంగా నింపామో.. ఇదే విధంగా గ్రామాల్లోని చెరువులను కూడా నీటితో నింపుకోవాలి. సాగు నీటి కాల్వలను, పంట కాల్వలను పరిరక్షించుకోవాలి. చెరువులు, కాల్వలను పరిరక్షించే పనుల్లో సాగు నీటి సంఘాలు భాగస్వామ్యం కావాలి. రైతుల భాగస్వామ్యం కోసమే సాగునీటి సంఘాలు పెట్టాం. కృష్ణా, గోదావరి నదుల్లో పెద్ద ఎత్తున నీరు సముద్రంలోకి వెళ్తోంది. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నా.. వరదలు వస్తున్నా.. కొన్ని ప్రాంతాల్లో ఇంకా వర్షాభావ పరిస్థితులున్నాయి. రాష్ట్రంలో 17 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఈ పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పట్టుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి నీరు చేరేలా చూడాలి. ప్రతి ఎకరాకు నీరు అందించేలా నీటి నిర్వహణ చేసుకోవాలి. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పూర్తిగా నింపుకోవాలి. రాష్ట్రంలో మొత్తంగా 38 వేల మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా భారీ ఎత్తున నీటిని నిల్వ చేసుకోవచ్చు. రైతుల కోసం, నీటి నిర్వహణ, పరిరక్షణ కోసం సాగునీటి సంఘాల వ్యవస్థను ఏర్పాటు చేశాం. దీన్ని అదే స్పూర్తితో సాగునీటి సంఘాలు పని చేయాలి." అని చంద్రబాబు సూచించారు.నీటి నిర్వహణపై జిల్లాల వారీ రేటింగ్ ఇస్తాం"రాష్ట్రంలో చెరువులు, కాల్వలు, చెక్ డ్యాముల పరిస్థితిని సాగు నీటి సంఘాలు పరిశీలించాలి. సాగునీటి సంఘాలకు ఆయకట్టు ప్రాంతాలే కాకుండా.. క్యాచ్మెంట్ ఏరియా బాధ్యతలను అప్పగిస్తాం. నీటి వనరుల సంరక్షణ నిమిత్తం ఏమైనా చర్యలు తీసుకోవాల్సి వస్తే.. అధికారులతో సమన్వయం చేసుకోవాలి. వచ్చే 10-15 రోజుల్లోగా చెరువలకు, కాల్వలకు, చెక్ డ్యాములకు మరమ్మత్తులు చేయాల్సి వస్తే త్వరితగతిన పూర్తి చేయాలి. వర్ష కాలంలో పడే నీటిని చెరువుల్లో నింపాలి. కాల్వల్లో పూడిక తీయాలి, పంట కాల్వల నిర్వహణ సరిగా ఉండాలి, వరద నీటి పారుదలకు ఇబ్బంది లేకుండా కాల్వల నిర్వహణ చేపట్టాలి. చెరువులు, కాల్వలను ఏర్పాటు చేసుకోవడం ఎంత ముఖ్యమో.. నిర్వహరణ చేపట్టడమూ అంతే ముఖ్యం. గత ప్రభుత్వంలో కనీసం షట్టర్లు, గేట్ల నిర్వహణ కూడా సరిగా చేయలేదు. కాంట్రాక్టర్లు వాటిని సరి చేయడానికి ముందుకు రాలేదు. అలాంటి పరిస్థితి ఎప్పుడూ ఉండకూడదు. షట్టర్ల రిపేర్లు అనే మాటే ఉండకూడదు. అన్ని చెరువులు, లాకులు, కాల్వలు చెక్ చేసుకోవాలి. అవి సరిగా పని చేస్తున్నాయా లేదా అనేది కూడా చూడాలి. నీటి నిర్వహణపై జిల్లాల వారీగా రేటింగ్స్ ఇస్తాం. ఇరిగేషన్ శాఖలోని ఇంజనీరింగ్ వ్యవస్థను రీ-ఆర్గనైజ్ చేస్తాం." అని చంద్రబాబు స్పష్టం చేశారు.భూగర్భ జలాల పెంపుతో అద్భుతమైన ఫలితాలు"రాష్ట్రంలో 1000 టీఎంసీలు సర్ఫేస్ వాటర్ ఉండాలి... భూగర్భ జలాలు పెరగాలి. భూమిని జలాశయంగా మార్చుకోవాలి. భూగర్భ జలాలు లేకుంటే.. వేయి అడుగుల లోతు నుంచి నీటిని తోడుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. దీని వల్ల తాగడానికి ఉపయోగపడని ఫ్లోరైడ్ నీరు వచ్చే ప్రమాదం ఉంది. అలాగే నీటిని తోడేందుకు ఎక్కువ విద్యుత్ వినియోగం కూడా అవుతుంది.

## పులివెందుల లో ప్రజాస్వామ్యం గెలిచింది

### -తెదేపా ఇంచార్జ్ ఎన్.రాఘువేంద్ర రెడ్డి



మంత్రాలయం , ఆగస్టు 14, (శ్రీచక్ర) : వైయస్సార్ జిల్లా పులివెందుల లో జరిగిన జెడ్పీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించడంతో ప్రజాస్వామ్యం గెలిచిందని మంత్రాలయం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా అక్కడ ఎలాంటి ఎన్నికలు జరగకుండా జగన్ అరాచక పాలన చేస్తూ వస్తున్నారని, కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ఎన్నికల్లో పులివెందుల లో జడ్పిటిసి ఎన్నికలు కచ్చితంగా జరుపుతామని చెప్పి ఎన్నికల జరపగా జగన్మోహన్ రెడ్డి పార్టీ జెడ్పిటిసి అభ్యర్థులు చిత్తుగా ఓడిపోవడం జరిగిందన్నారు. ప్రజలు స్వతంత్రంగా ఓటు హక్కును వినియోగించుకొని వారికి నచ్చిన పార్టీని ఎంచుకోవడం హర్షించదగ్గ విషయమని ఆయన తెలిపారు.ఇక ముందు స్థానిక సంస్థ ఎన్నికలు, ఎమ్మెల్యేల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేది ఒక కూటమి ప్రభుత్వమే అన్నారు.అనంతరంపులివెందుల టీడీపీ జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి , ఇన్చార్జి బీటెక్ రవి లకు అభినందనలు తెలియజేశారు.

### తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



తిరుమల,ఆగష్టు14(శ్రీచక్ర):పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తన సహచర ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి,మిత్రులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వేద పండితులు ఆలయ సాంప్రదాయాలతో వారికి స్వాగతం పలికి,స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న వేమిరెడ్డి దంపతులు



తిరుమల,ఆగష్టు14(శ్రీచక్ర):తిరుమలశ్రీవేంకటేశ్వరస్వామి వారిని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే,టిటిడిబోర్డుమెంబర్‌ప్రశాంతిరెడ్డిదంపతులు దర్శించుకున్నారు.గురువారం తెల్లవారుజామున శ్రీవారిని దర్శించుకున్న వారు,ఈ సందర్భంగా స్వామివారి ఆశీసులు అందుకున్నారు.

## సింగపూర్ తెలుగు సభలకు కెటీఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్,ఆగస్ట్14(ఆర్ఎన్ఎ): సింగపూర్‌లోని ప్రముఖ తెలుగు సాంస్కృతిక సంస్థ 'సింగపూర్ తెలుగు సమాజం' తన స్వర్ణోత్సవ వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ప్రధాన అతిథిగా ఆహ్వానించింది. ఆగస్టు 31వ తేదీన మెరీనా బే సాండ్స్ సింగపూర్ వేదికగా ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ మేరకు కేటీఆర్‌కు సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షుడు బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి అధికారికంగా లేఖ రాశారు. తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం సింగపూర్ తెలుగు సమాజం కృషి చేస్తుందని శ్రీనివాసరెడ్డి ఆ లేఖలో తెలిపారు. సింగపూర్‌లో ఉండే తెలుగు ప్రజల మధ్య ఐక్యత పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. తెలంగాణ సాంస్కృతిక, రాజకీయ వారసత్వానికి ప్రతినిధి అయిన కేటీ-ఆర్ రాక సింగపూర్ తెలుగు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొని తమ సంస్థకు గౌరవం ఇవ్వాల్సిందిగా ఆయన కేటీఆర్‌ను కోరారు. సింగపూర్ తెలుగు సమాజం ఆహ్వానాన్ని కేటీ-ఆర్ అంగీకరించారు.

# ప్రతి గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, ఆగస్టు 14 (శ్రీచక్ర): ప్రతి గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. జిల్లాలో గత 77 సంవత్సరాల నుండి రహదారి సౌకర్యం లేని 14 గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రివర్యులకు, ఉప ముఖ్యమంత్రికి, జిల్లా కలెక్టర్ కి గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సంబంధిత గ్రామాల ప్రజలు, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేయించాలన్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో రూ.120 కోట్లతో గ్రామాల్లో అంతర్గత రోడ్లు,కాలువలు,అప్రోచ్‌రోడ్లనిర్మాణాలనుచేపట్టడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో రోడ్డు లేని గ్రామాలు ఎన్ని ఉన్నాయి అని సర్వే నిర్వహించామని కలెక్టర్ తెలిపారు..గత 77 ఏళ్లుగా రోడ్డు సౌకర్యంలేని గ్రామాలు 27 ఉన్నట్లు సర్వే లో తేలిందన్నారు..అదే విధంగా ఎంపీ, ఎమ్మెల్యే లు కూడా ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకురా వడం జరిగిందన్నారు..ఇందులో14గ్రామాలకుమొదటివిడతలో రోడ్లు వేశామన్నారు. ఆలూరు మండలం మొలగవల్లి కొట్టాల, ఆస్పరి మండలం చెన్నంపల్లి, అట్టేకల్, గోనెగండ్ల మండలం గుళ్ళమొరుసు, కర్నూలు మండలం బావాపురం, కోడుమూరు మండలం బైనాదొడ్డి, పత్తికొండ మండలం కురువులదొడ్డి, దేవకుంట, తుగ్గలి మండలం హుస్సేనాపురం, గూడూరు మండలం పొన్నెకల్, వెల్దుర్తి మండలం చిన్నకొలుములపల్లి, హోళగుంద మండలం హ్వాన్నూర్ కొట్టాల, నెరణికి, కడ్లమాగి గ్రామాల్లో రూ.18 కోట్లతో 20 కిలోమీటర్ల మేరకు రోడ్లు వేశామని కలెక్టర్ తెలిపారు. ఇందులో ఇప్పటివరకు 10 గ్రామాల్లో రోడ్ల నిర్మాణం పనులు పూర్తయిందని, మిగిలిన 4 గ్రామాల్లో పురోగతిలో ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.. మిగిలిన 13 గ్రామాల్లో కూడా ఫేజ్ 2 కింద రోడ్ల నిర్మాణం చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఎన్నో ఏళ్లుగా రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేయించినందుకు ముఖ్యమంత్రి వర్యులకు, ఉప ముఖ్యమంత్రి వర్యులకు మనమందరం కృతజ్ఞత తెలియచేయాలన్నారు.... గత ఏడాది పల్లె పండుగ కార్యక్రమంలో 100 శాతం రోడ్ల పనులు పూర్తి చేసి కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది 8 వేల 500 ఫాం పాండ్ లను నిర్మిస్తున్నామని, రైతులు తమ పొలాల్లో 3 లేదా 5 సెంట్లలో ఫామ్ పాండ్ లు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. .వీటి ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని, పంటలు సాగు చేసుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు. అదే విధంగా మూగ జీవాల కొరకు 400 నీటి తొట్టెలను కూడా ఏర్పాటు చేశామని, పశువుల కొరకు గోకులం లను కూడా నిర్మించడం జరిగిందని, వీటన్నిటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఇవి కాకుండా మిషన్ పాట్ హోల్ పథకం కింద ఆర్ అండ్ బి శాఖ ద్వారా ప్రధాన రహదారుల్లో ఏర్పడిన గుంతలను పూడ్చి వేయడం జరిగిందన్నారు..ఇంకా మిగిలిన రోడ్ల మరమ్మతులు, నిర్మాణాలకు కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 14 గ్రామాల నుండి హాజరైన ప్రజలలో కొంతమంది ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్ కింద లేని రోడ్లు, బోర్ వెల్స్, శ్మశాన వాటికలు లాంటివి ఏర్పాటు చేయాలని తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి ఏర్పాటుకు కూడ తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ×కృతజ్ఞతలు తెలిపిన 14 గ్రామాల ప్రజలుఎన్నో ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లే తమ గ్రామాలకు రోడ్డు సౌకర్యం ముఖ్యమంత్రివర్యులకు, ఉప ముఖ్యమంత్రి గారికి, జిల్లా కలెక్టర్ గారికి సంబంధిత గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గూడూరు మండలం పొన్నెకల్ గ్రామస్థుడు జ్ఞాన దేవర రెడ్డి, కోడుమూరు మండలం బైనాదొడ్డి గ్రామస్థుడు రవి, హోళగుంద మండలం హ్వాన్నూర్ కొట్టాల గ్రామస్తులైన ప్రసాద్, రాజా, కర్నూలు మండలం బావాపురం గ్రామస్తులైన కన్నయ్య, డానియల్ లు, గోనెగండ్ల మండలం గుళ్ళమొరుసు గ్రామస్థుడు శ్రీనివాసులు, పత్తికొండ మండలం కురువులదొడ్డి గ్రామస్థుడు రవి కుమార్, పత్తికొండ మండలం దేవకుంట గ్రామస్థుడు రంగస్వామి, తుగ్గలి మండలం హుస్సేనాపురం గ్రామస్థుడు సుల్తాన్ లు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు వారి గ్రామాలకు రోడ్డు లేదని, తాము చదువుకునే రోజులలో సైకిల్ లో వెళ్లాల్సి వచ్చేదని, రోడ్లు సరిగా లేవని ఆటోలు కూడా వచ్చేవి కాదని, గర్భవతులను, ఆరోగ్యం సరిగా లేని వాళ్ళను ఆస్పత్రికి తీసుకెళ్లడం చాలా కష్టంగా ఉండేదని, యార్డులు, ఇతర ప్రదేశాలకు తీసుకు వెళ్లేందుకు చాలా కష్టపడే వాళ్ళం అని తెలిపారు. ఇక పై ఇలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదని, రోడ్డు సదుపాయం కల్పించినందుకు ముఖ్యమంత్రివర్యులకు, ఉప ముఖ్యమంత్రి గారికి, జిల్లా కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని గ్రామాల ప్రజలు కొనియాడారు. అనంతరం 14 గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్ గారిని ఘనంగా సన్మానించారు.. కార్యక్రమంలో డ్వామా పిడి వెంకటరమణయ్య, ఇంచార్జి పంచాయతీ రాజ్ ఎస్ మాదన్న, రిటైర్డ్ పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డి ఈ శ్రీనివాసులు, ఇంజనీర్ లు తదితరులు పాల్గొన్నారు..

గత 77 ఏళ్లుగా రోడ్డు లేని 14 గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రివర్యులకు, ఉప ముఖ్యమంత్రికి, జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలుపుతున్న సంబంధిత గ్రామాల ప్రజలు





# 'డాగ్ షెల్టర్' ఏర్పాటుకు స్థల పరిశీలన



కర్నూలు, ఆగస్టు 14 (శ్రీచక్ర): సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం 'డాగ్ షెడ్' ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. గురువారం ఆయన డాగ్ షెల్టర్ ఏర్పాటుకు బస్తిపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని పలు ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జననివాస ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద ఉండకూడదనే సుప్రీంకోర్టు మార్గదర్శకాలను దృష్టి ఉంచుకుని, నగర శివార్లలో డాగ్ షెల్టర్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు, సాగునీరు అందించేందుకు నీటి వనరుల మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నాం: జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

కర్నూలు, ఆగస్టు 14 (శ్రీచక్ర): జిల్లాలో ప్రజలు త్రాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు లేకుండా నీటి వనరుల మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నీటి వనరుల మరమ్మత్తు, పునరుద్ధరణ మరియు పునర్ నిర్మాణం (ఖీఖీఖీ) పథకం అమలుకు సంబంధించిన జిల్లా స్థాయి అమలు మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం (ఆర్ ఆర్ ఆర్) నిధులతో నీటి వనరుల మరమ్మత్తు, పునరుద్ధరణ మరియు పునర్ నిర్మాణం పథకం కింద చెరువులు, జలాశయాలు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు తదితర నీటి వనరులకు మరమ్మత్తులు పునర్నిర్మాణం మరియు పునరుద్ధరణ పనులు చేపట్టడం జరుగుతోందన్నారు..ఇందుకు సంబంధించి జిల్లాలో మరమ్మతులు అవసరమైన నీటి వనరులు గుర్తించాలని జలవనరుల శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మున్సిపల్ అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు.. ఆ మేరకు జిల్లాలో రూ.167 కోట్ల అంచనా వ్యయంతో 137 పనులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ నివేదికను జిల్లా కమిటీ ఆమోదించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపడం జరుగుతోందని కమిటీ చైర్మన్,జిల్లా కలెక్టర్ తెలిపారు.సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, డిడబ్ల్యుఎంఏ పిడి వెంకటరమణయ్య, ఈ ఈ వెంకట రాముడు, ఈ ఈ వెంకట రాముడు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ మరియు ఇరిగేషన్ డిఈ లు తదితరులు పాల్గొన్నారు.




# కృష్ణాష్టమి రోజున గోపూజా కార్యక్రమాలు

## డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే



కర్నూలు, ఆగస్టు 14 (శ్రీచక్ర): ఈ నెల 16న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో నాలుగు కేంద్రాలలో గోపూజ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లోని శ్రీకృష్ణ మందిరం మరియు కోవెలకుంట్ల మండలం రేవనూరు గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంనందు, కల్లూరు మండలం, పెద్దటేకూరులోని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానము మరియు గోశాల నందు, ఆదోని మండలం సలకలకొండ నందు ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు, ఇందుకు సంబంధించిన బ్యానర్లను స్థానిక ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ మందిర నిర్వాహకులు విజయ చంద్రుడు, ధర్మ ప్రచారకులు జయదేవానందస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మున్సిపల్, ఆర్టీసీ అధికారులతో సమీక్షించిన మంత్రి టి.జి భరత్




కర్నూలు, ఆగస్టు 14 (శ్రీచక్ర): కర్నూలు నగరంలో పెరిగిపోతున్న ట్రాఫిక్‌కు వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్, డీఎస్పీ బాబు ప్రసాద్, ట్రాఫిక్ సీఐతో పాటు నగరంలోని పోలీస్ స్టేషన్ల సీఐలతో సమావేశం నిర్వహించారు. కర్నూలు నగరం విస్తరించి రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోందన్నారు. ఓల్డ్ టౌన్‌తో పాటు సిటీలోని ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. దీన్ని పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఓల్డ్ సిటీలో వన్‌వే పెట్టడంతో పాటు వన్ సైడ్ పార్కింగ్ పెట్టాలని చెప్పారు. ఆటోల లైన్ సపరేట్‌గా పెట్టాలన్నారు. ఇందుకోసం అవసరమైన మార్కింగ్స్ ఏర్పాటుచేయాలన్నారు. ఇక ప్రధాన రోడ్లలో తోపుడుబండ్ల వల్ల ట్రాఫికు ఇబ్బంది కలగకుండా వారికి కేటాయించిన ప్రాంతాల్లోనే అమ్ముకునేలా మున్సిపల్, పోలీస్ శాఖలు సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. నగరంలోని రెడ్‌జోన్ లిస్టును పోలీస్ శాఖకు అందించి ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు చెప్పారు. ఆర్టీసీ బస్సులను సిటీలో నుండి కాకుండా సిటీ బయట వెళ్లేందుకు ప్రణాళిక తయారుచేయాలని ఆర్టీసీ ఆర్.యం శ్రీనివాసులుకు చెప్పారు. అన్ని బస్సులు ఒకేసారి బయటకు రాకుండా కొన్నింటిని సిటీలో నుండి మరికొన్నింటిని సిటీ బయట నుండి వెళ్లేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీని వల్ల ట్రాఫిక్ సమస్య తగ్గే అవకాశం ఉందని చెప్పారు. దీనిపై నగరంలోని ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. ఇక సర్కిల్స్ వద్ద అవసరమైనంత స్థలాన్ని ఉపయోగించుకొని వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అనం తరం జిల్లాలో శాంతిభద్రతలపై ఎస్పీతో మాటాడారు. వైన్ షాపులు ఉన్న ప్రాంతాల్లో పబ్లిక్‌కు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలం నడిపే వారిపై కఠినంగా వ్యవహరిం చాలన్నారు. హెల్మెట్ లేకుండా నడిపే వారిపై చర్యలు తీసుకోవాల న్నా రు. ఇక అవసరమైన అన్ని ప్రాం తాల్లో సీసీ కెమెరాలు పెట్టాల న్నారు. వీటన్నింటిపై ప్రణాళిక తయారు చేసుకొని పోలీస్, మున్సిపల్, ఆర్టీసీ అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయా లన్నారు. త్వరలో సమావేశమై పురోగతిపై చర్చిద్దాని మంత్రి టి.జి భరత్ చెప్పారు. నగర ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తగ్గించడమే ధ్యేయమన్నారు. ఈ సమావేశంలో డిటిసి శాంతకుమారి పాల్గొన్నారు.

# ఖాళీ స్థలాలు అపరిశుభ్రంగా ఉంచవద్దు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు,ఆగస్టు14(శ్రీచక్ర):నగరపరిధిలో ఉన్న ఖాళీ స్థలాలను యజమానులు అపరిశుభ్రంగా ఉంచరాదని, తక్షణమే పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ గురువారం ఓ ప్రకటనలో కోరారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి దోమలకు, పశువులకు నిలయం మారుతున్నాయన్నారు. దోమలు వృద్ధి చెంది నివాసాల్లోకి ప్రవేశిస్తున్నాయని, క్రిమికీటకాలు, పాములు సంచరంచే అవకాశం ఉందన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థల యజమానులకు ఇప్పటికే నోటీసులు జారీ చేస్తున్నామని, తదనంతరం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నోటీసులు అందేంత వరకు ఉండకుండా యజమానులు వెంటనే తమ ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# టీడీపీ లో చేరిన వగరూర్ వైసీపీ కార్యకర్తలు




మంత్రాలయం ,ఆగస్టు14,(శ్రీచక్ర):మంత్రాలయంమండలపరిధిలోని వగరూ ర్ కురవ సామాజిక వర్గానికి చెందిన వైసీపీ పుల్లన్న గోవిందు,నర్సన్న, శంకరప్ప,దస్తగిరి,నాగరా బోడిలింగుడు,శివన్న వీరనాగుడు మరియు మిగతా వైసీపీ శ్రేణులు గురువారం టిడిపిలోకి చేరారు. వీరికి మంత్రాలయం టీడీపీ నియోజకవర్గఇన్చార్జి ఎన్‌రాఘవేంద్రరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చేస్థానికసంస్థఎన్నికల్లోటీడీపీఅభ్యర్థులను గెలిపించి మంత్రాలయంనియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అంతకు ముందు టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి లకు పార్టీ లో చేరినవారు శాలువా పూలమాలలు వేసి సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోపాల్ , లింగప్ప , వీరారెడ్డి , తదితరులు ఉన్నారు.

## కోలాహలంగా "హర్ ఘర్ తిరంగా" ర్యాలీకోలాహలంగా

### అంగరంగ వైభవంగా శ్రీకాళహస్తిలో మువ్వన్నెల జెండాల ర్యాలీ




శ్రీకాళహస్తి,ఆగస్టు14(శ్రీచక్ర):ఆగష్టు"13 నుంచి15 వరకు" తిరంగా ర్యాలీ మరియు ప్రతి ఇంటిపైన జాతీయ జెం డా ఎగురవేద్దాం -మన దేశ ఐక్యతను చాటుకుందాంఅనే నినాదంతో జాతీయ జెండాను ప్రతి ఇంటికి, ప్రతి ఒక్కరి గుండెకు చేరేవిధంగాము వ్వన్నెలజెండాలనుభారీగా చేత పట్టుకొని పురవీధు ల్లో త్రివర్ణమయంతో భారత్‌మాతాకీ జై, జై జై మాతా భారత్ మాతా అంటూవందే మాతˇరం అనే నినాదాలుతోకోలాహలంగా మువ్వన్నెల జెండా లు ఊపుతూ,అంగరంగ వైభవంగా అంబరాన్ని అంటే విధంగా మువ్వన్నెల జెండాలతోహర్ ఘర్ తిరంగా -ఘర్ ఘర్ తిరంగా అంటూ ర్యాలీయాత్ర భారీ ఎత్తున నిర్వహించడం జరిగినది.భారతీయ జనతా పార్టీ సూచనలు మేరకు తిరుపతి జిల్లా,శ్రీకాళహస్తి పట్టణం నందు హర్ ఘర్ తిరంగార్యాలీనిఉదయం10.00గంటలకుఘనంగానిర్వహించడం జరిగినది. తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ అతిధిగా పాల్గొని,రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ మరియు తిరుపతి జిల్లా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల కమిటీ కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, బి.జె.పి.పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, శ్రేయోభిలాషులు, స్కూలు, కాలేజీ విద్యార్ధి,విద్యార్థినుల నడుమ అత్యంత వైభవంగా ఘనంగా భారీసంఖ్యతో "హర్ ఘర్ తిరంగా"ర్యాలీ కార్యక్రమం జరిగింది.

## పులివెందుల, ఒంటిమిట్ట లలో ప్రజాస్వామ్యం గెలిచింది: సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంనారాయణ



వనం,ఆగస్టు14(శ్రీచక్ర):కడప జిల్లా పులివెందుల,ఒంటిమిట్ట లలో ప్రజాస్వామ్యం గెలిచిందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. గురువారం పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల ఉప ఎన్నికల ఫలితాలు విడుదల కావడం రెండు చోట్ల భారీ ఓట్ల మెజారిటీతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయఢంకా మోగించడం విధితమే.ఈ క్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిచ్చాటూరు లో విలేకరులతో మాట్లాడుతూ 30 ఏళ్లుగా పులివెందుల పరిసర ప్రాంతాల్లో ఎన్నికలు ఎలా జరిగేదో గురువారం జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు చూస్తే తెలుస్తుందన్నారు.ఈ ఏడాది ఎన్నికల కమిషన్ అక్కడ పరిస్థితిని గుర్తించి పటిష్ట పోలీసు బందోబస్తు నడుమ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించడం వల్ల నిజమైన ఫలితాలు వెలువడ్డాయి అన్నారు.ఇదే విధంగా అన్ని చోట్ల ఎన్నికలు జరగాలని, ప్రజలు స్వచ్ఛందంగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.పులివెందుల,ఒంటిమిట్ట జడ్పిటిసి స్థానాలు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవడం పై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.

## పెండింగ్ బిల్లులు మంజూరు కోరుతూ వినతిపత్రం

### ముఖ్యమంత్రిని కలిసిన మోడరన్ అధినేత జి.వి.రావు





రామచంద్రపురం, ఆగస్టు 14 ( శ్రీచక్ర) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయిన్ జి వి.రావు బుధవారం తాడేపల్లి లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత ఐదు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి రావలసిన పెండింగ్ బిల్లులు మంజూరు చేయమని కోరుతూ సీఎం కి విజ్ఞాపన పత్రం అందజేశారు.కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను సీఎం చంద్రబాబుకి రావు అందజేసారు. రాబోయే విద్యా సంవత్సరం నుండి ఎన్టీఆర్ ట్రస్ట్ సిఫార్సు చేసిన పది మంది ఆర్ఫాన్ విద్యార్థులకు ఉచితంగా వసతితో కూడిన విద్యను అందజేయుటకు మోడరన్ అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి ఎ. రమాదేవి సంసిద్ధత వ్యక్తం చేసి అంగీకార పత్రం అందజేసారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్య వ్యాప్తికి విశేష కృషి చేస్తున్న జి.వి.రావును సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు.

# సంక్షేమ పథకాలు అమలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

### ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకున్నాం. స్త్రీ శక్తి పథకానికి నేడు శ్రీకారం రైతుల ట్రాక్టర్ల ర్యాలీలో పాల్గొన్న మంత్రి సుభాష్




రామచంద్రపురం, ఆగస్టు 14 (శ్రీచక్ర)సంక్షేమ పథకాలు అమలు కేవలం కూటమి ప్రభుత్వముతోనే సాధ్యమని, ఆచరణలో అమలు చేసి చూపించామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం రామచంద్రపురం మండలం హసనాబాద్ వద్ద రామచంద్రపురం నియోజవర్గంలోని రైతులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ చేపట్టిన ట్రాక్టర్ ర్యాలీలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి తల పాగా చుట్టి రైతులతో మమేకమై ట్రాక్టర్ ను నడిపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్రాక్షారామం మార్కెట్ యార్డు వరకు సాగింది. అన్నదాత సుఖీభవ పథకం అందుకున్న రైతాంగం, కూటమి పార్టీ నాయకులు భారీగా తరలివచ్చి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మార్కెట్ యార్డులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ అన్నదాతలతో ముఖాముఖి నిర్వహించి రైతుల అభిప్రాయాలను, కూటమి ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చిందని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. తొలుత సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూదేశానికి అన్నం పెట్టే అన్నదాతలు సుఖ సంతోషాలతో ఉండాలని ఏడాదిలోనే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేసామన్నారు. రైతే రాజు అనే నినాదానికి కూటమి ప్రభుత్వం రైతులకు భరోసా కల్పించే విధంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14 వేలు, ఖిఁ కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 6 వేలు వెరసి సంవత్సరానికి 20 వేలు చొప్పున ఆర్థిక సహాయం రైతులుకు అందచేస్తా మన్నారు. తొలి విడతగా 7 వేలు చొప్పున రాష్ట్రంలో 46 లక్షల 85, వేల 838 రైతుల ఖాతాలో రూ. 3,174 కోట్లు కేంద్ర, రాష్ట్ర నిధులు జమ చేయడం జరిగిందన్నారు. ఇది రైతుల పక్షాన కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని, 90 శాతం సబ్సిడీతో బిందు సేద్యం, సబ్సిడీపై ఎరువులు, డ్రోన్ లు ఇచ్చామన్నారు. వ్యవసాయం సులభతరంగా ఉండేందుకు డ్రోన్లు సహాయంతో మందులు పిచికారి చేసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 26 వేల మంది రైతులకు 61 కోట్ల రాయితీ ఇచ్చామన్నారు. కిసాన్ డ్రోన్ ల కోసం 875 రైతు గ్రూపులకు 70 కోట్ల రాయితీలు ఇచ్చామన్నారు. నల్లబర్లీ పొగాకు రైతులకు చేయూతనిస్తూ 8 మిలియన్ కిలోలు కొనుగోలు చేసి రూ.273 కోట్ల చెల్లించామన్నారు.మామిడి, కోకో రైతులకు 184 కోట్లు లబ్ధి చేకూర్చామన్నారు.ఖరీఫ్ సీజన్లో 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం 6 లక్షల మంది రైతుల దగ్గర కొనుగోలు చేసి రూ.8282 కోట్లు 24 గంటల లోపు చెల్లించామని, రబీ సీజన్లో 2 లక్షల మంది రైతుల దగ్గర 19.84 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసి రూ.4,575 కోట్లు చెల్లించామని పేర్కొన్నారు.56 వేల మంది పాడి రైతులకు 50% రాయితీపై 5 వేల మెట్రిక్ టన్నుల పోషకాహార మేత ఇచ్చా మన్నారు. వేటలేని కాలంలో ఇబ్బందులు పడుతున్న 1.30 లక్షల మంది మత్స్యకారులకు, వారికి ఇచ్చే భృతిని 20 వేలకు పెంచి రూ.258 కోట్లు చెల్లించామన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్నో విధాలుగా బాధలు పడ్డారని, కూటమి ప్రభుత్వ రాకతో అన్నదాతల కష్టాలు తొలగిపోయాయి అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమాన్ని కొనసాగిస్తూ.. కూటమి ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. పెద్ద ఎత్తున రైతులు, కూటమి పార్టీ తదితరులు పాల్గొన్నారు.

# హసన్ బాద సర్పంచ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ







రామచంద్రపురం ,ఆగస్టు 24(శ్రీచక్ర) ప్రధాని మోడీ పిలుపు మేరకు రామచంద్రపురం మండలం హసన్‌బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగయాత్ర కార్యక్రమం నిర్వహించారు.ఐదు వందల అడుగుల జాతీయ జెండాతో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి మెయిన్ రోడ్డు మీదుగా గ్రామ వీధులలో భారతదేశఐక్యత వర్ధిల్లాలని నినదిస్తూ తిరంగ యాత్ర నిర్వహించారు.సర్పంచ్ పంచాయతీ సిబ్బందికలసిషాపులయజమానులచేజాతీయజెండానుకట్టించి ఎగురావేయిం చారు. ఇటీవల జరిగిన పరిణామాలు దృష్ట్యా భారతీయులందరూ ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని,మన ఇంటిమీద జెండా ఎగురవేయడంద్వారామన దేశ భక్తిని చాటుకోవాలని సర్పంచ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ నీల గంగా భవానీ, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకటరావు, చేనేత కార్మిక నాయకులు దొంతంశెట్టి సత్య ప్రకాష్,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఎచ్.ఎం.సుందరి, ఎంపీపీ స్కూల్ ఎచ్ ఎం, ఉపాధ్యాయులు,విద్యార్థులు, పంచాయతీ కార్యదర్శి సబ్బిళ్ళ ప్రసాద్ రెడ్డి,వి.ఆర్.ఓ నరహరశెట్టి సత్తిబాబు,సచివాలయం ఇతర సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మించండి మహాప్రభో



జీలుగుమిల్లి ఆగస్టు 14 ( శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లిలో బుధవారం కురిసిన భారీ వర్షానికి జీలుగుమిల్లి నుండి వంక వారి గూడెం మడకనీ వారిగూడెం దాట్లవారిగూడెం క్రొత్త వాడపల్లి ఈ గ్రామాల మీదుగా వెళ్లే ప్రధాన రహదారి కల్వర్టు భారీ వర్షాలకు గండి ఏర్పడి వాహనదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది ప్రజలు నిత్యవసర సరుకులు తీసుకురావడానికి ఇదే ప్రధాన కూడలి ప్రభుత్వాలు మారిన ప్రజాప్రతినిధులు మారిన ఈ రహదారి ఎవరు వంతెన నిర్మించకపోవడం ఇబ్బందికరంగా ఉంటుందని స్థానిక గ్రామస్తులు ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం సత్వరవే వంతెన నిర్మించాలని నాలుగు గ్రామాల ప్రజలు కోరుచున్నారు.

# 8 మంది విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్ షిప్ లు.



తిరుపతి,ఆగస్టు14(శ్రీచక్ర) : క్రెడిట్ ఆక్సిస్ గ్రామీణ లిమిటెడ్ సంస్థకు సంబంధించి క్రెడిట్ ఆక్సిస్ ఇండియా ఫౌండేషన్ తరపున 2024-25 విద్యా సంవత్సరంలో అధిక మార్కులతో గవర్నమెంట్ స్కూల్లో చదివి ప్రతిభకనబరచిన 8 మంది విద్యార్థి,విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున స్కాలర్షిప్ మరియు ప్రశంసా పత్రాలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ విద్యార్థి, విద్యార్థినులను అభినందించి ఇవ్వడం జరిగింది.8 మందికి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు ఇవ్వగా అందులో ఒకరు ఇంటర్మీడియట్ కాగా,మిగిలిన 7 మంది 10 వ తరగతి విద్యార్థులు కావడం విశేషం.దీనికి సంబంధించి సంస్థ తరపున డివిజనల్ మేనేజర్ ఎం జగదీష్ స్టేట్ ఆడిట్ హెడ్ షేక్ షమీ భాష మరియు ఏరియా మేనేజర్లు సిద్ధారెడ్డి,ప్రసాద్ రెడ్డి,నగరి బ్రాంచ్ మేనేజర్ చలపతి హాజరయ్యారు.నగరి, శ్రీకాళహస్తి,వెంకటగిరి మండలంలోని విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు.

# భాష్యం విద్యార్థుల హర్ ఘర్ తిరంగా ర్యాలీ



ఎమ్మిగనూరు, ఆగస్టు, 14( శ్రీ చక్ర):- భాష్యం స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, సీఈఓ అనిల్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ మాచాని కవిత ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. నేడు జరగబోయే 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను వారి యొక్క త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ర్యాలీ భాష్యం స్కూల్ నుంచి వైఎస్ఆర్ , సోమప్ప సర్కిల్ , గాంధీ విగ్రహం కూడలి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ మాచని కవిత మాట్లాడుతూ నేటి బాలులే రేపటి పౌరులని ప్రతి విద్యార్థిలో దేశభక్తి , దేశసేవ, దేశం పట్ల గౌరవం , విధేయత , అంకిత భావం ప్రతి పౌరుడు లో ఉండాలని , మనమంతా ఐక్యమత్యంతో ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు. ఇందులో చాంప్స్ ఇంచార్జ్ అనురాధ, మరియు వైస్ ప్రిన్సిపల్ నాగరాజు,తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పవన్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తున్నారా?



విజయవాడ, ఆగస్టు 14, జనసేన పార్టీ అధినేత ఇక వేగం పెంచుతున్నట్లు కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఇప్పటి వరకూ ఒక లెక్క. ఈ నాలుగేళ్లు మరొక లెక్క. జమిలి ఎన్నికలు జరిగితే ముందుగానే ఎన్నికలు వస్తాయి. మరోసారి అధికారంలోకి రావాలన్న కసితో పవన్ కల్యాణ్ ఉన్నారు. ఏడాది కాలంగా తన మంత్రిత్వ శాఖకే పరిమితమవుతూ దానిపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. పెద్దగా పార్టీని కూడా పట్టించుకోలేదు. అదే సమయంలో కాపు సామాజికవర్గానికి కూడా తాను ఎటువంటి ప్రయోజనం అధికారంలోకి వచ్చిన తర్వాత చేయలేదు. కేవలం తన మంత్రిత్వ శాఖను అర్థం చేసుకునేందుకే ఇంత సమయం పవన్ కల్యాణ్ తీసుకున్నారని చెబుతున్నారు. తొలిసారి మంత్రిగా బాధ్యతలను చేపట్టడం అందులో ఫెయిల్ కాకూడదన్న భావనతోనే పవన్ జనానికి, క్యాడర్ కు దూరంగా ఉన్నారంటున్నారు. ఇక హనీమూన్ పీరియడ్ ముగియడంతో పాటు పవన్ పనితీరుపై విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. జనసేన నేతలు కూడా సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. తాము అప్పుల పాలయ్యామని, తమకు కనీసం పదవులు కూడా దక్కడం లేదని, కనీసం తమకు కూటమి పార్టీల్లో గౌరవం కూడా సరిగా దక్కడం లేదన్న అసంతృప్తితో ఉన్నారు. అందుకే పవన్ కల్యాణ్ పై గతంలో విమర్శలు చేస్తే వెంటనే సోషల్ మీడియా ద్వారానో, మీడియా సమావేశాలు పెట్టి ఖండించే వారు. కానీ గత కొద్ది రోజులుగా మాత్రం మౌనంగా ఉంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే నాలుగేళ్లలో పార్టీ బలోపేతం మాట దేవుడెరుగు? అసలు కే ఎసరు వస్తుందని భావించి పవన్ కల్యాణ్ ఇక నియోజకవర్గాల వారీగా ముఖ్య నేతలతో సమావేశమవ్వడానికి నిర్ణయించుకున్నారు. నియోజకవర్గాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకోవడం మాత్రమే కాకుండా వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని కూడా పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అదే సమయంలో కూటమి పార్టీలో కేర్ చేయని నియోజకవర్గాలను గుర్తించి అక్కడ పర్యటించేందుకు కూడా ప్లాన్ చేసుకుంటున్నట్లు సమాచారం. తద్వారా అక్కడి నేతల్లో జోష్ నింపడమే కాకుండా తెలుగుదేశం పార్టీ నేతలకు కూడా పరోక్ష హెచ్చరికలు జారీ చేయవచ్చని భావిస్తున్నారు. దీంతోపాటు మరో ప్రతిపాదనను కూడా చంద్రబాబు నాయుడు ముందు పవన్ కల్యాణ్ పెట్టే అవకాశముందని తెలిసింది. వరసగా అనేక నియోజకవర్గాల నుంచివస్తున్న ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకుని ప్రతి మూడు నెలలకు ఒకసారి కూటమి పార్టీల అగ్రనేతల ఉమ్మడి సమావేశం నిర్వహించాలని కూడా చంద్రబాబును కోరనున్నట్లు తెలిసింది. కనీసం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూడా జనసేన నేతలను కొందరు టీడీపీ నేతలు అడ్డుకుంటుండటంతో అటువంటి విషయాలను కూడా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటిని వెంటనే పరిష్కరించాలని, అవసరమైతే ఆ నియోజకవర్గాల నేతలను పిలిపించి మాట్లాడాలని కూడా పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు తెలిసింది. మొత్తం మీద పవన్ కల్యాణ్ తన రూటు మార్చి వెళ్లేందుకు రోడ్డు మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నారట.

# రంగంలోకి మంత్రుల కమిటీ

## సూచనలు కోరుతున్న బృందం

గుంటూరు, ఆగస్టు 14, ఏపీ ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. వైసీపీ హయాంలో చేపట్టిన జిల్లాల పునర్వ్యవస్థీకరణ, కొత్త జిల్లాల ఏర్పాటులో సమస్యలు ఉన్నాయంటూ.. వారి పరిష్కారం కోసం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. జిల్లా, మండలం, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులపై ఈ కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైంది. ఈ మంత్రివర్గ ఉప సంఘం తొలిసారిగా సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ 15వ తేదీ నాటికి సీఎం చంద్రబాబుకు నివేదిక సమర్పించాలని నిర్ణయించారు.ఏపీలో జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గ ఉప సంఘం కూడా ఏర్పాటు చేశారు. ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో ఏడుగురు మంత్రులతో మంత్రుల కమిటీ ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మంత్రుల కమిటీ ఈ విషయం మీద అధ్యయనం జరపనుంది. అనంతరం సీఎం చంద్రబాబుకు నివేదిక సమర్పిస్తారు. చంద్రబాబు ఆ నివేదికను పరిశీలించిన అనంతరం కేబినేట్ భేటీలో చర్చించి ఆపై నిర్ణయం తీసుకుంటారు. ఇంత ప్రక్రియ జరగాల్సి ఉంది. అయితే మంత్రుల కమిటీ సీఎం చంద్రబాబుకు ఎప్పుడు నివేదిక సమర్పిస్తారనే దానిపై క్లారిటీ వచ్చింది.గ్రామాలు, మండలాలు, జిల్లాల పేర్లు , సరిహద్దుల మార్పులపై ఏర్పాటైన మంత్రుల కమిటీ తొలిసారిగా బుధవారం సమావేశమైంది. జిల్లాల పునర్వ్యవస్థీకరణ సమస్యల పరిష్కారంపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. అనగాని సత్యప్రసాద్‌తో పాటుగా మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ అంశాలపై చర్చించిన మంత్రులు.. సెప్టెంబర్ 15 నాటికి నివేదికను సీఎం చంద్రబాబుకు అందించాలని నిర్ణయించారు. మరోవైపు డిసెంబర్ 31లోగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పుల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే వచ్చే నెల 15వ తేదీ నాటికి ముఖ్యమంత్రి చేతికి నివేదిక అందించనున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.ఇందులో భాగంగా ఆగస్ట్ 29, 30 తేదీల్లో మంత్రుల బృందం ఉమ్మడి జిల్లాలలో పర్యటించనుంది. మంత్రుల కమిటీ రెండు గ్రూపులుగా జిల్లా కేంద్రాల్లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. అలాగే ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి వచ్చిన సూచనలు, వినతులను వీటితో కలిపి.. సెప్టెంబర్ 15వ తేదీ నాటికే నివేదికను సీఎంకు అందజేస్తారు. మరోవైపు గ్రామాలు, మండలాలు, జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులపై ప్రజలు తమ వినతులను జిల్లా కలెక్టర్లకు అందజేయవచ్చు. ఇందుకు సెప్టెంబర్ రెండో తేదీ ఆఖరు అని మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. పేర్లు, సరిహద్దుల మార్పు అంశంతో పాటుగా కొత్త జిల్లాల ఏర్పాటు విషయాన్ని కూడా పరిశీలిస్తామని చెప్పారు. అయితే నియోజకవర్గాలతో సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు.మరోవైపు ప్రజలకు అందుబాటులో ఉండటం, పరిపాలనా సౌలభ్యం, ప్రభుత్వానికి ఆదాయం పెంచటం లక్ష్యంగా మంత్రుల కమిటీ సూచనలు ఉంటాయని అనగాని సత్యప్రసాద్ వివరించారు. మరోవైపు మంత్రుల కమిటీ సమావేశం సందర్భంగా 15 మంది జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పుపై కేబినెట్ సబ్ కమిటీకి తమ వినతులను సమర్పించారు. గుంటూరు లేదా పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ వినతి పత్రం సమర్పించారు. అలాగే బాపట్ల జిల్లా కేంద్రాన్ని చీరాలకు మార్చాలని కొందరు, బాపట్ల జిల్లాకు దుగ్గిరాల గోపాల క్రిష్ణయ్య పేరు పెట్టాలని మరికొంతమంది కోరారు. ఇక శ్రీకాకుళం జిల్లా మురపాక నుంచి వచ్చిన కొంతమంది గ్రామస్థులు.. తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు.

# టీడీపీ వ్యూహంలోనే జగన్ ప్రయాణం



కడప, ఆగస్టు 14, పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల బరి నుంచి తొలుత వైసీపీ తప్పుకుంటుందన్నప్రచారం జరిగింది.అయితే జగన్ మాత్రం వ్యూహాత్మకంగా వ్యవహరించారంటున్నారు.ఇప్పుడు జరిగే ఉప ఎన్నికల్లో టీడీపీ దౌర్జన్యాలు తెలిస్తే కడప ప్రజలు ఒకింత పార్టీపై సానుభూతి వ్యక్తం చేస్తారన్న అంచనాలు వినపడుతున్నాయి.గతంలోనూ కుప్పం నియోజకవర్గంలో ఇలాంటి చర్యలకే పాల్పడినందున ఆ ఎఫెక్ట్ చిత్తూరు జిల్లా మొత్తం వ్యాపించింది. నాటు వైసీపీనేతలు చేసిన పనికి జిల్లా వ్యాప్తంగా టీడీపీకి పెద్దయెత్తున సానుభూతి కనిపించింది. ఒకరకంగా చెప్పాలంటే చిత్తూరు జిల్లామాత్రమే కాదు..చంద్రబాబు అరెస్ట్,కుప్పం నియోజకవర్గంలో వ్యవహరించిన తీరు రాష్ట్ర వ్యాప్తంగా 2024 ఎన్నికల్లో కనిపించింది.చిత్తూరు జిల్లాల్లో మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి కేవలం రెండు సీట్లు మాత్రమే లభించాయి.మిగిలిన వన్నీ కూటమి ఖాతాలో పడ్డాయి. అలాగే కడప జిల్లాలో పదినియోజకవర్గాలుంటే మూడు అసెంబ్లీ సీట్లకే ఫ్యాన్ పార్టీ పరిమితమయింది. మిగిలిన ఏడు స్థానాలను కూటమి గెలుచుకుంది.ఇకరాయలసీమలోని కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో పెద్దగా ఫ్యాన్ పార్టీకి సీట్లు లభించలేదు. ఇందుకు ప్రధానంగా అనేక కారణాలున్నప్పటికీ ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో తాడిపత్రి మినహా మిగిలిన చో?ట్ల నాడు అధికారంలో ఉన్న వైసీపీ గెలుచుకుంది. నాడు స్థానిక సంస్థల ఫలితాలో సంతృప్తి పడింది కానీ, తర్వాత జరిగిన ఎన్నికల్లో టీడీపీకి లాభించింది. ఇప్పుడు అదేరకమైన వ్యూహాన్ని వైఎస్ జగన్ కూడా అవలంబిస్తున్నారని పార్టీ నేతలు అంటున్నారు. బరి నుంచి తప్పుకుంటే తాము ఓటమికి భయపడి పోటీ నుంచి తప్పుకునట్లవుతుందని, అదే పోటీ చేస్తే వారు పోలీసులతో అధికార దుర్వినియోగానికి దిగడంతో పాటు ఓటర్లను అడ్డుకోవడంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలను పోలింగ్ కేంద్రాల వద్ద మొహరించడంతో పాటు పోలింగ్ ఏజెంట్లను కూడా వైసీపీని అనుమతించకపోవడంతో భవిష్యత్ లో ఇది తమకు రాజకీయంగా లాభిస్తుందని అంచనా వేసి ఎన్నికల బరిలోకి జగన్ తన పార్టీ అభ్యర్థిని దించినట్లు తెలిసింది. మొత్తం మీద జగన్ వ్యూహం వచ్చే ఎన్నికల్లో ఏవిధమైన ఫలితాలు వస్తాయన్నది తెలియకున్నా, ఎంతో కొంత సానుభూతిమాత్రం వస్తుందని గట్టిగా నమ్ముతున్నారు.

# బుడమేరు వాసుల్లో భయం... భయం

విజయవాడ ఆగస్టు 14, ఏపీక భారీ వర్ష సూచన ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో.. సామాజిక మాధ్యమాల్లో ఒక ప్రచారం ప్రారంభం అయ్యింది. విజయవాడలోని బుడమేరుకు భారీ వరద ప్రవాహం వచ్చిందంటూ ప్రచారం నడుస్తోంది. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గత ఏడాది విజయవాడలో వరదలు సంభవించిన సంగతి తెలిసిందే. బుడమేరుకు గండిపడి విజయవాడ జలదిగ్బంధంలో చిక్కుకుంది. ప్రాణ నష్టం తో పాటు ఆస్తి నష్టం జరిగింది. సీఎం చంద్రబాబు వారం రోజులపాటు వరద సహాయక చర్యల్లో ఉండిపోవాల్సి వచ్చింది. అందుకే ఇప్పుడు బుడమేరుకు మరోసారి వరద ప్రవాహం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. అయితే అది పుకారు మాత్రమేనని.. బుడమేరుకు ఎలాంటి ప్రమాదం సంభవించలేదని జిల్లా అధికారులు ప్రకటించారు.గత ఏడాది సెప్టెంబర్ లో విజయవాడలోవరద ముంచెత్తిన విషయం ఇంకా కళ్ళ ముందు కదలాడుతూనే ఉంది. బుడమేరు వాగుకు గండ్లు పడి వరద పోటెత్తగా.. దానికి కృష్ణ వరద కూడా తోడు కావడంతో విజయవాడ జలదిగ్బంధంలో చిక్కుకుంది. వారం రోజుల తర్వాత అక్కడ పరిస్థితి యథాస్థితికి వచ్చింది. అయితే నాడు ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. రోజుల తరబడి ఇళ్లకు పరిమితం అయ్యారు. ఆహారానికి కూడా అవస్థలు పడ్డారు. మంచినీరు కూడా దొరకకుండా పోయింది. రోజుల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అయితే నాటి పరిస్థితిని గుర్తుచేసుకొని తాజాగా జరుగుతున్న ప్రచారంతో ఆందోళనకు గురయ్యారు విజయవాడ ప్రజలుఅయితే తాజాగా రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. అటు తెలంగాణలో సైతం భారీ వర్షాలు నమోదు అవుతున్నాయి. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో సైతం విపరీతమైన వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలో బుడమేరులో నీటి ప్రవాహం పెరిగింది. కానీ గండ్లు పడే స్థాయికి మాత్రం లేదు. దీంతో సామాజిక మాధ్యమాల్లో బుడమేరుకు మళ్లీ వరద అంటూ ప్రచారం ప్రారంభం అయింది. విజయవాడ నగర ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల్లో ఉండే వారి బంధువులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. దీంతో కృష్ణాజిల్లా అధికారులు ప్రకటన జారీచేశారు. బుడమేరుకు మళ్లీ వరదనే పుకార్లను ఎవరు నమ్మవద్దు అంటూ విజ్ఞప్తి చేశారు. బుడమేరుకు ఎలాంటి ముంపు ప్రమాదం లేదని చెప్పుకొచ్చారు. ప్రజలు భయాందోళనలు చెందవద్దని కోరారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యల్లో భాగంగా బుడమేరు పరివాహక ప్రాంతాలపై నిఘా పెట్టింది. పర్యవేక్షణకు గాను అధికారులను నియమించింది.

# రవీంద్రనాథ్రెడ్డిపై టీటీడీ అధికారులు కేసు

తిరుమల, ఆగస్టు 14, కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమలలో ప్రక్షాళన చేపట్టింది. వచ్చే భక్తులకు మాత్రమే కాదు, పవిత్రమైన తిరుమల కొండపై ఎవరైనా రాజకీయాలు ప్రసంగాలు చేస్తే కేసు నమోదు చేస్తామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పదేపదే పలు ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చారు. అయినా కొందరు వైసీపీ నేతల తీరు మారలేదు. రాజకీయాలను మాట్లాడేందుకు ప్రయత్నం చేస్తున్నారు.. చేశారు కూడా. తాజాగా ఆ లోవలోకి వచ్చారు జగన్ మేనమామ, వైసీపీ మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి. ఆదివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనంలో స్వామిని దర్శించుకున్న తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ హయాంలో నిత్యం నేతలు రాజకీయాలపై మాట్లాడేవారు. అక్కడ మాట్లాడితే తాము చెప్పాల్సిన మెసేజ్ సూటిగా ప్రజల్లోకి వెళ్తుందని కొందరు నేతల ఆలోచన. దీన్ని కూటమి ప్రభుత్వం ఏర్పడిన రాష్ట్రంలో వర్షాలు పడలేదని వ్యాఖ్యానించారు. అంతేకాదు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేశారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ సీఎం కావాలని స్వామిని ప్రార్థించినట్టు చెప్పుకొచ్చారు. మరో అడుగు ముందుకేసిన ఆయన పులివెందుల, ఒంటిమిట్టల జెడ్పీటీసీ సీట్లు మంగళవారం జరగనున్న ఉప ఎన్నికల్లో వైసీపీ విజయం సాధిస్తుందని మనసులోని మాట బయటపెట్టారు. అంతేకాదు కూటమి పాలన, ఆయా రాజకీయ పార్టీలపై కామెంట్స్ సైతం చేశారు. శ్రీవారి ఆలయం ఎదుట మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను టీటీడీ విజిలెన్స్ విభాగం పరిశీలిస్తోంది.

# విన్నపాలు వినవలె

## కైకలూరును కృష్ణాలో కలపండి

విజయవాడ, ఆగస్టు 14, ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన నేపథ్యంలో కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని ప్రజలు కోరుతున్నారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు కృష్ణా జిల్లాలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఏలూరు జిల్లాలో ఉండటం వల్ల నీటి సమస్యలు వస్తున్నాయని, పాలన సరిగా జరగడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన మరోసారి తెరపైకి వచ్చింది.. రాష్ట్ర ప్రభుత్వం మంత్రులతో కమిటీని నియమించడంతో పలు డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. కొత్త జిల్లాల ఏర్పాటు, పేర్లు మార్పులు, సరిహద్దులు మార్పులు, రెవెన్యూ డివిజన్ల అంశాలు పరిశీలించాలని రిక్వెస్ట్‌లు వస్తున్నాయి. తాజాగా కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని ప్రజలు కోరుతున్నారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు కృష్ణా జిల్లాలో కలవాలని ప్రజలు కోరుతున్నారు. ముదినేపల్లి మండలం గుడివాడకు దగ్గరగా ఉండటంతో ఆ ప్రాంత ప్రజలు కృష్ణా జిల్లాలో కలపాలని మొదటి నుండి కోరుతున్నారు. మిగిలిన మూడు మండలాల ప్రజలు కూడా ఇదే డిమాండ్ చేస్తున్నారు. రైతులు కూడా కృష్ణా జిల్లాలో కలపాలని అడుగుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం మళ్లీ జిల్లాల విభజన చేస్తుండటంతో ప్రజల ఆశలు చిగురించాయి. కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలిపితే తమకు మేలు జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు.కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాల పునర్విభజన కమిటీ సభ్యుడైన మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. అంతేకాకుండా, ఆయనకు రాతపూర్వకంగా లేఖ కూడా పంపించారు. ప్రజల కోరిక మేరకు, ఎమ్మెల్యే సిఫార్సు ఉండటంతో ప్రభుత్వం కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలుపుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్. ప్రభుత్వం కచ్చితంగా కైకలూరు నియోజక వర్గాన్ని కృష్ణా జిల్లాలో విలీనం చేస్తుంది అన్నారు.కైకలూరు నియోజకవర్గాన్ని ఏలూరులో విలీనం చేయడంతో నీటి సమస్యలు వస్తున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కృష్ణా జిల్లాలో నీటి వనరులు ఉండగా, కైకలూరును ఏలూరులో కలపడం వల్ల నీటి కోసం ఇబ్బందులు వస్తాయని అంటున్నారు. కృష్ణా నది నుండి కైకలూరులోని నాలుగు మండలాలకు నీరు రావాల్సి ఉంది. రెండు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే నీరు అందుతుంది. కైకలూరు శివారు ప్రాంతం కావడంతో నీటి ఇబ్బందులు తప్పవని ప్రజలు అంటున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో తాగడానికి నీరు కూడా దొరకదని భయపడుతున్నారు. ప్రస్తుతం నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు చెబుతున్నారు. కృష్ణా నది నుండి కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని అన్ని కాల్వలకు నీరు రావాలని ఉంది.కైకలూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాలన సరిగా జరగడం లేదు అనే విమర్శలు ఉన్నాయి. అధికారులు ఇక్కడ పనిచేయడానికి ఇష్టపడటం లేదట. దీనికి కారణం ఏలూరు జిల్లాలో ఉండటం. బదిలీ అయితే కృష్ణా జిల్లాలోని కుటుంబానికి దూరంగా ఉండాల్సి వస్తుందని అధికారులు భావిస్తున్నారట. దీంతో కైకలూరును కృష్ణా జిల్లాలో కలపాలని కోరుతున్నారు. ఈ సమస్యను ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుందో చూడాలి. ఈ విషయం కమిటీ దృష్టికి రాగా.. ప్రభుత్వం దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# నగరంలో మంత్రి నారాయణ ఆకస్మిక పర్యటన

## కమిషనర్ ధ్యాన చంద్ర తో కలిసి పలుప్రాంతాల్లో పర్యటన


## భారీ వర్షంతో జలమయమైన ప్రాంతాలు పరిశీలించిన మంత్రి

విజయవాడ,మంత్రి నారాయణ విజయవాడ నగరంలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. విద్యాధరపురం,బుడమేరు వంతెన,గాయత్రి నగర్ ప్రాంతాల్లో పరిస్థితినినీ పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ నగరంలో డ్రెయిన్ల ఆక్రమణలకు గురికావడం తో చాలా ప్రాంతాల్లో రోడ్లు జలమయం అయ్యాయి. ఆక్రమణలు తొలగించాలని ఇటీవలే కమిషనర్ కు ఆదేశాలిచ్చాను. వియంసి తీసుకున్న ముందస్తు

చర్యలతో కొన్ని చోట్ల ఇబ్బందులు తప్పాయి. నీరు నిలిచిన ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బంది అత్యవసర చర్యలు చేపట్టారు. వర్షాలు తగ్గిన వెంటనే విజయవాడలో ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా అందుబాటులోకి తీసుకొస్తాం. వచ్చే వర్షా కాలం నాటికి నగర వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని అన్నారు.బుడమేరు వరద వస్తుందని జరుగున్న ప్రచారంలో వాస్తవం లేదు . విజయవాడలో లోతట్టు ప్రాంతాల ప్రజల కోసం వియంసి ముందస్తుగా 15 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసింది. సీఎం చంద్రబాబు కూడా వర్షాలపై ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షిస్తున్నారని అన్నారు.

# జాతీయ రాజకీయాల్లోకి బాలయ్య

హైదరాబాద్, ఆగస్టు 14ఏపీలో రాజకీయాలు ఆసక్తికర మలుపులు తిరుగుతున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి అనేక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో చాలామంది ప్రముఖుల నియోజకవర్గాల మార్పు అనివార్యం అయ్యేలా ఉంది. ముఖ్యంగా నందమూరి బాలకృష్ణ నియోజకవర్గం మారుతారని ప్రచారం జరుగుతోంది. అవసరం అనుకుంటే తెలంగాణలో బాలకృష్ణ పోటీ చేస్తారని టాక్ నడుస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో నందమూరి బాలకృష్ణ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణ శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాలయ్య బాబు హిందూపురం అడ్డా అంటూ కార్యకర్తలు నినాదాలు చేయగా.. ఒక్క హిందూపురం ఏంటయ్యా..



తెలంగాణ, ఏపీలో ఏ నియోజకవర్గం నుంచైనా గెలుస్తానంటూ బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ గుర్తింపు సాధించుకున్నారు నందమూరి బాలకృష్ణ. ఇప్పటివరకు 109 చిత్రాల్లో నటించారు. ఇంకా నటిస్తూనే ఉన్నారు. ఒకవైపు సినిమాల్లో ఉంటూనే రాజకీయ ప్రవేశం చేశారు. తెలుగుదేశం పార్టీలో కీలక భూమిక పోషిస్తున్నారు. 2014లో తొలిసారిగా హిందూపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 ఎన్నికల్లో సైతం రెండోసారి పోటీ చేసి గెలిచారు. జగన్ ప్రభంజనాన్ని తట్టుకుని ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో మూడోసారి విజయం సాధించి ఫ్యాక్టరీ కొట్టారు నందమూరి బాలకృష్ణ. అయితే ఈసారి నందమూరి బాలకృష్ణ హిందూపురం ను విడిచిపెడతారని ప్రచారం నడుస్తోంది. ఆయన స్థానంలో భార్య వసుంధర హిందూపురం నుంచి పోటీకి దిగుతారని తెలుస్తోంది. అందుకు తగ్గట్టుగానే ఆమె తరచూ హిందూపురం నియోజకవర్గం లో పర్యటిస్తున్నారు.




# పదిహేడేళ్లకే తొలి శతకం.. చిరస్మరణీయ బ్యాటింగ్‌తో ఓటమిని తప్పించాడిలా..!



వరల్డ్ క్రికెట్‌లో దిగ్గజ ఆటగాళ్లు ఎందరున్నా.. సచిన్ టెండూల్కర్ పేరు ఒక బ్రాండ్. దాదాపు మూడు దశాబ్దాలు తనదైన కవర్ డ్రైవ్స్, అప్పర్ కట్ షాట్లతో అభిమానులు అలరించాడీ దిగ్గం. కోహ్లీ, రోహిత్.. గిల్ తరం కుర్రాళ్లకు స్ఫూర్తిగా మారిన అతడి ఆటకు ఫిదా అవ్వని వారుండరంటే అతిశయోక్తి కాదు. భారత క్రికెట్‌పై చెరగని ముద్రవేసిన సచిన్.. సరిగ్గా ఇదే రోజు అంతర్జాతీయ క్రికెట్‌లో మొదటి శతకం సాధించాడు. ప్రపంచ క్రికెట్‌ను శాసించిన వీరుడి ఆగమనాన్ని చాటిన ఆ సెంచరీకి 35 ఏళ్లు అవుతోంది.భారత జట్టు 1990లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లింది. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రఫోర్డ్ లో జరిగిన రెండో టెస్టులో ఆగస్టు 14న ఇంగ్లండ్ మేటి బౌలర్లను ఎదుర్కొంటూ నాలుగో ఇన్నింగ్స్‌లో పదిహేడేళ్ల సచిన్ విశ్వరూపం చూపించాడు. రవి శాస్త్రి, నవ్‌జోత్ సిద్ధూ, కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ వంటి స్టార్ ఆటగాళ్లు విఫలమైన చోట.. జట్టును ఆదుకునేందుకు కంకణం కట్టుకున్నాడీ ముంబైకర్. 35 పరుగులకే 2 వికెట్లు.. ఆపై 109 వద్ద వరుసగా రెండు వికెట్లు పడడంతో టీమిండియా ఓటమి ఖాయమనుకున్నారంతా. కానీ, తొలి ఇన్నింగ్స్‌లో 68 పరుగులతో మెరిసిన సచిన్.. అదే ఉత్సాహంతో అసమాన పోరాటపటిమతో క్రీజులో పాతుకుపోయాడు.డెవాన్ మాల్కొల్మ్, అంగుస్ ఫ్రేజర్, ఎడ్డీ హెమ్మింగ్స్ మైక్ ఆర్థర్టన్‌తో కూడిన పటిష్టమైన ఇంగ్లండ్ బౌలింగ్ దళాన్ని దీటుగా ఎదుర్కొన్నాడు. కపిల్ దేవ్(26), మనోజ్ ప్రభాక(67 నాటౌట్)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన సచిన్ ఈక్రమంలోనే కెరీర్లో తొలి శతకం నమోదు చేశాడు. 189 బంతుల్లో17 ఫోర్లతో 119 రన్స్ కొట్టి మ్యాచ్ డ్రాగా ముగిసేలా చూశాడు. టీనేజ్ నుంచే జట్టుకోసం నేనున్నా అనే ధోరణితో ఆడిన సచిన్ పేరు, ప్రతిష్టలు వచ్చాక కూడా అదే వైఖరితో ఉండేవాడు.నూనూగు మీసాల వయసులోనే క్రికెట్‌లో ఎన్నో సంచలనాలు సృష్టించాడు టెండూల్కర్. అన్న అజిత్ ప్రోత్సాహంతో.. గురువు అచ్రేకర్ శిక్షణలో రాటుదేలిన సచిన్ యావత్ భారతం గర్వించదగ్గ క్రికెటర్‌గా అవతరించాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో రికార్డు స్కోర్ (1,5921).. వన్డేల్లో తొలి ద్విశతకం (2009లో దక్షిణాఫ్రికాపై).. ప్రపంచ కప్‌లో అత్యధిక సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్.. ఇలా మాస్టర్ బ్లాస్టర్ ఘనతలకు ఇలాంటి కొలమానాలు చాలానే.భారత జట్టు అద్భుత విజయాల్లో భాగమైన సచిన్.. 2011 వన్డే వరల్డ్ కప్ విక్టరీతో తన ఐసీసీ ట్రోఫీ కలను సాకారం చేసుకున్నాడు. అనంతరం రెండేళ్లకు .. క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ఈ దిగ్గజ ప్లేయర్ ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరఫున తన మెరుపులతో అలరించాడు. ఆపై.. ముంబై మెంటార్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఆదే జట్టు తరఫున అర్జున్ టెండూల్కర్ 2024లో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. దాంతో, ఐపీఎల్‌లో ఒకే జట్టుకు ఆడిన మొదటి తండ్రీకొడుకులుగా రికార్డు నెలకొల్పారిద్దరూ.

# టీమిండియా విజయం వెనుక శివ రుద్రాష్టకం, హనుమాన్ చాలీసా!

ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా విజయంతో ముగించింది. ఐదు టెస్టుల అండర్సన్-సచిన్ ట్రోఫీని 2-2తో సమం చేసుకుంది. ఓవల్ వేదికగా జరిగిన ఆఖరి టెస్ట్‌లో టీమిండియా చిరస్మరణీయమైన విజయాన్నందుకుంది. ఆఖరి రోజు వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్ సంచలన ప్రదర్శనతో టీమిండియా థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేసింది. అయితే ఓవల్ టెస్ట్ విజయంలో ఆధ్యాత్మికత కూడా భాగమైందని ఓ జాతీయ ఛానెల్ పేర్కొంది.ఓవల్ మ్యాచ్ గెలిచే వరకు భారత డ్రెస్సింగ్ రూమ్‌లో శివ రుద్రాష్టకం, హనుమాన్ చాలీసా మారమోగిందంట. ఈ విషయాన్ని భారత జట్టులోని ఆటగాళ్లే వెల్లడించారని సదరు వెబ్‌సైట్ రాసుకొచ్చింది. 16వ శతాబ్దానికి చెందిన శ్రీ శివ రుద్రాష్టకం స్తోత్రాన్ని ప్లే చేయడంతో ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం పెరిగిందని, ఇది ఒక అద్భుతమైన అనుభూతిని కలిగించిందని టీమిండియా ఆటగాళ్లు చెప్పినట్లు తమ కథనంలో పేర్కొంది.ఓవల్ టెస్టు ఐదు రోజుల పాటు భారత డ్రెస్సింగ్ రూమ్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని, తొలి రోజు ఆటలో వికెట్లు పడగానే జట్టు సీనియర్ సభ్యుడు ఒకరు కొత్తగా ఈ ప్రయోగం చేశాడని తెలిపింది. 'ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్ 1 - 2తో వెనుకబడి ఉంది. ఆఖరి టెస్టు గెలిస్తేనే సిరీస్ సమం అవుతుంది. తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ త్వరగా ఔటయ్యారు. దాంతో భారత్ 38 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ సమయంలో డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న వారంత ఆందోళనకు గురయ్యాడు.అప్పుడే జట్టు సీనియర్ త్రోడౌన్ స్పెషలిస్ట్ రాఘవేంద్ర లౌడ్ స్పీకర్‌లో శ్రీ శివ రుద్రాష్టకం ప్లే చేశాడు. తొలి రోజు నుంచి ఆఖరి రోజు వరకూ ఆ స్తోత్రం డ్రెస్సింగ్ రూమ్‌ని ఆధ్యాత్మికతగా మార్చేసింది.



అయితే ఇది ముందుగా ప్లాన్ చేసింది కాదు. కానీ శివ రుద్రాష్టకం ప్లే చేసిన తర్వాత ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యింది.వాస్తవానికి మేం ప్రాక్టీస్ సెషన్ ముందు లేదా తర్వాత పాటలు ప్లే చేస్తాం. కొన్నిసార్లు హనుమాన్ చాలీసా కూడా వింటాం. కానీ ఇంత హై ప్రెజర్ టెస్టులో ఐదు రోజులు వరుసగా రుద్రాష్టకం వినడం మాకు కొత్తగా అనిపించింది" అని జట్టు సభ్యుడు ఒకరు చెప్పినట్లు సదరు ఛానెల్ పేర్కొంది.

# ఆ ఆసీస్ హిట్టర్‌ను తీసుకోమని చెబితే పట్టించుకోలేదు: అశ్విన్

ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆస్ట్రేలియా పవర్ హిట్టర్ టీమ్ డేవిడ్‌ను తీసుకోవాలని ఫ్రాంచైజీలకు సూచించానని, కానీ తన మాటను ఫ్రాంచైజీలు పట్టించుకోలేదని మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. టీమ్ డేవిడ్ ఫామ్‌లో లేదని, అతని ఆట దిగజారుతుందని ఫ్రాంచైజీలు అతన్ని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించలేదన్నాడు. ఆర్‌సీబీ మాత్రం రూ. 3 కోట్లకే ఈ స్టార్ ఆల్‌రౌండర్‌ను సొంతం చేసుకుందని అశ్విన్ చెప్పుకొచ్చాడు. ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో మెగా వేలం గురించి మాట్లాడిన అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'ఐపీఎల్ మెగా వేలానికి ముందే ఫ్రాంచైజీలకు నేను కొన్ని విషయాలపై సూచనలు చేశా. ముఖ్యంగా టీమ్ డేవిడ్‌ను తీసుకుంటే ప్రయోజనం ఉంటుందని ఫ్రాంచైజీలకు చెప్పా. కానీ ఫ్రాంచైజీలు మాత్రం టీమ్ డేవిడ్ ఫామ్‌లో లేదని పట్టించుకోలేదు. టీ20ల్లో ఎత్తైన బ్యాటర్లదే హవా. వైడ్ లైన్‌లో ఎటువంటి మార్పులు తీసుకురాకపోతే వారే రాజ్యమేలుతారు. ఆర్‌సీబీ టీమ్ డేవిడ్‌ను తక్కువ ధరకే దక్కించుకొని ప్రయోజనం పొందింది. ఇప్పుడు ఆస్ట్రేలియా బ్యాటింగ్ ఆర్డంఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీ తరఫున టీమ్ డేవిడ్ చిరస్మరణీయమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. తనకే సాధ్యమైన పవర్ హిట్టింగ్ మ్యాచ్ ఫలితాలనే తారుమారు చేశాడు. ఈ సీజన్‌లో 101 బంతులు మాత్రమే ఆడిన టీమ్ డేవిడ్ 187 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోనూ అదే జోరును కొనసాగిస్తున్నాడు. సౌతాఫ్రికాతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఇప్పటికే రెండు హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. గత ఐదు మ్యాచ్‌ల్లో 265 పరుగులు చేశాడు.




# లియాండర్ పేస్ తండ్రి.. మేటి హాకీ ప్లేయర్ వెసీ పేస్ కన్నుమూత



కోల్‌కతా: భారత హాకీ జట్టు మాజీ ఆటగాడు వెసీ పేస్ ఇవాళ కన్నుమూశారు. 1972లో మునిచ్ లో జరిగిన ఒలింపిక్స్ క్రీడల్లో ఆడిన భారత జట్టుకు ఆయన ప్రాతినిధ్యం వహించాడు. ఆ మెగా క్రీడల్లో ఇండియా హాకీ జట్టుకు కాంస్య పతకం దక్కింది. దిగ్గజ టెన్నిస్ ప్లేయర్ లియాండ్ పేస్ తండ్రి ఈయనే. వెసీ పేస్ వయసు 80 ఏళ్లు. గురువారం ఆయన తుది శ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. వెసీ పేస్ పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నారు. కోల్‌కతాలోని సిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు.భారత క్రీడా చరిత్రలో వెసీ పేస్‌కు ప్రత్యేక స్థానం ఉన్నది. భారత హాకీ జట్టులో ఆయన మిడ్‌ఫీల్డర్‌గా ఆడాడు. ఫుట్‌బాల్, క్రికెట్, రగ్బీ లాంటి అనేక క్రీడల్లోనూ వెసీ పేస్‌కు ప్రావీణ్యం ఉన్నది. 1996 నుంచి 2022 వరకు ఇండియన్ రగ్బీ ఫుట్‌బాల్ యూనియన్ అధ్యక్షుడిగా ఉన్నారు. స్పోర్ట్స్ మెడిసిన్ డాక్టర్‌గా కూడా ఆయనకు గుర్తింపు ఉన్నది. అనేక క్రీడా సంఘాలకు మెడికల్ కన్సల్టెంట్‌గా చేశారు. ఆసియా క్రికెట్ మండలి, బీసీసీఐ, డేవిస్ కప్ జట్టుకు మెడికల్ కన్సల్టెంట్‌గా చేశారు.


# స్టన్నింగ్ సిక్సర్ కొట్టిన రషీద్ ఖాన్..



బర్మింగ్‌హామ్: ఇంగ్లండ్‌లో ద హండ్రెడ్ టోర్నమెంట్ జరుగుతోంది. ఆ టోర్నీలో ఆఫ్ఘన్ ప్లేయర్ రషీద్ ఖాన్ కొట్టిన సిక్స్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఆ లెగ్ స్పిన్నర్ ఇటీవల బ్యాటర్‌గా కూడా రాణిస్తున్నాడు. అయితే ఆగస్టు 12వ తేదీన జరిగిన మ్యాచ్‌లో రషీద్ ఓ స్టన్నింగ్ సిక్సర్ బాదాడు. ఓవల్ ఇన్‌విన్సిబుల్స్ తరఫున ఆడుతున్న అతను.. బర్మింగ్‌హామ్ ఫోనిక్స్ బౌలర్‌కు తన షాట్‌తో చుక్కలు చూపించాడు. కివీస్ పేసర్ టిమ్ సౌథీ బౌలింగ్‌లో చాలా ఆకట్టుకునే రీతిలో ఓ సిక్సర్ కొట్టాడు.బంతి వేయడానికి ముందే కుడి వైపు కదిలిన అతను.. సౌథీ వేసిన ఫుల్ లెన్త్ బంతిని ప్యాడ్స్‌పై ఆడాడు. చాలా ఈజీగా ఆ బంతిని సిక్సర్‌గా మలిచాడు. ఫ్లిక్ షాట్‌తో ఆ రన్స్ స్కోరు చేశాడు. డీప్ స్క్వేర్ లెగ్‌లో ఆ బంతి ఫ్లాట్ సిక్స్‌గా వెళ్లింది. ద హండ్రెడ్ టోర్నీ నిర్వాహకులు ఆ షాట్‌కు చెందిన వీడియోను షేర్ చేశారు. ఈ మ్యాచ్లో రషీద్ 9 బంతుల్లో 16 రన్స్ స్కోర్ చేశాడు. ఓవల్ జట్టు నిర్ణీత 100 బంతుల్లో 8 వికెట్లు కోల్పోయి 180 రన్స్ చేసింది. అయితే ఆ టార్గెట్‌ను మరో రెండు బంతులు మిగిలి ఉండగానే బర్మింగ్‌హామ్ జట్టు అందుకున్నది.

# సైలెంట్‌గా నిశ్చితార్థం చేసుకున్న సచిన్ కుమారుడు.. అమ్మాయి ఎవరో తెలుసా?

భారత క్రికెట్ లెజెండ్, మాజీ కెప్టెన్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ తాజాగా నిశ్చితార్థం చేసుకున్నాడన్న వార్తలు సోషల్ మీడియాలో తెగ హల్‌చల్ చేస్తున్నాయి. ముంబైకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలు సానియా చందోక్‌తో అర్జున్ నిశ్చితార్థం జరిగినట్లు సమాచారం. అయితే ఈ విషయంపై టెండూల్కర్ కుటుంబం లేదా ఘాయ్ కుటుంబం ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. రెండు కుటుంబాల సన్నిహితులు, స్నేహితుల సమక్షంలో అర్జున్, సానియా చందోక్ ఉంగరాలు మార్చుకున్నట్టు ఓ ప్రముఖ పత్రిక రాసుకొచ్చింది.అర్జున్, సానియా ఎంగేజ్‌మెంట్‌కి కేవలం కుటుంబ సభ్యులు, సన్నిహితులు మాత్రమే హాజరయినట్టు తెలుస్తుంది. అర్జున్‌తో సానియా నిశ్చితార్థం జరిగిందని తెలిసి అందరు ఆమె ఎవరనే ఆరాలు తీస్తున్నారు. సానియా చందోక్ ముంబైకి చెందిన ప్రముఖ వ్యాపార కుటుంబానికి చెందినవారు కాగా, ఆమె ఓటీ. లో డిజిగ్నేటెడ్ పార్టనర్‌గా, డైరెక్టర్‌గా ఉన్నారు. ఘాయ్ కుటుంబం హాస్పిటాలిటీ, ఫుడ్ ఇండస్ట్రీల్లో ప్రసిద్ధి చెందింది.




హోటల్‌తో పాటు ప్రసిద్ధ ఐస్‌క్రీమ్ బ్రాండ్ ను కూడా నిర్వహిస్తున్నారు. పబ్లిక్‌కి దూరంగా ఉండడాన్నే సానియా ఇష్టపడతారని సమాచారం.ఇక అర్జున్ టెండూల్కర్ విషయానికి వస్తే తన ప్రొఫెషనల్ క్రికెట్ కెరీర్‌ను 2020/21 దేశీయ సీజన్‌లో ముంబై తరఫున హర్యానాతో జరిగిన టి20 మ్యాచ్‌తో ప్రారంభించాడు. ఆ తర్వాత అవకాశాల కోసం 2022/23 సీజన్‌లో గోవా జట్టుకు మారాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 17 మ్యాచ్‌లు,532 పరుగులు ,1 సెంచరీ ,2 హాఫ్ సెంచరీలు , 37 వికెట్లు, ఒకసారి ఐదు వికెట్ల ఘనత సాధించాడు. ఐపీఎల్ లో ముంబై ఇండియన్స్ తరఫున ఆడిన అర్జున్.. 73 బంతులు వేసి 3 వికెట్లు తీసాడు. బౌలింగ్ అత్యుత్తమ గణాంకం 1/9 గా నమోదు చేశాడు. ఎకానమి రేట్ 9.36 కాగా, స్ట్రైక్ రేట్ 24.3. బ్యాటింగ్‌లో తొమ్మిది బంతుల్లో 13 పరుగులు చేసి, 144.44 స్ట్రైక్ రేట్ సాధించాడు. ఆయన అత్యధిక స్కోరు 13 పరుగులు మాత్రమే. అయితే తండ్రి సచిన్ లాగే అర్జున్ కూడా క్రికెట్ ప్రపంచంలో తనదైన ముద్ర వేయాలని కృషి చేస్తున్నాడు.

# ఏ చిన్న అనారోగ్యమైనా యాంటీ బయాటిక్స్ వాడుతున్నారా? ఎంత డేంజర్ అంటే





యాంటీబయాటిక్స్ .. ప్రస్తుతం మన సమాజంలో యాంటీబయాటిక్స్ వినియోగం విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో యాంటీబయాటిక్స్ దుర్వినియోగం అనేక అనారోగ్య సమస్యలకు, ఆరోగ్య ప్రమాదాలకు కారణంగా మారుతుంది. సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయాటిక్స్ కొనుగోలు చేసి, వాటిని ఉపయోగించడం వల్ల వారిలో యాంటీబయాటిక్స్ రెసిస్టెన్స్ పెరుగుతుంది. యాంటీ బయాటిక్స్ విపరీతమైన వాడకం.. ఆరోగ్య ముప్పు ఇక గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేని ఆర్ఎంపీ వైద్యులు చిన్న చిన్న అనారోగ్యాలకు చాలా ఎక్కువ డోసేజ్ యాంటీ బయాటిక్స్ ఇస్తున్నారు. ఇది కూడా వారిలో యాంటీ బయాటిక్స్ రెసిస్టెన్స్ కు కారణం అవుతుంది. దీనివల్ల భవిష్యత్తులో యాంటీబయాటిక్స్ ఉపయోగిస్తే పనిచేయని పరిస్థితి చోటు చేసుకుంటుంది. ప్రజల ఆరోగ్యానికి పెరుగుతున్న అతిపెద్ద ఆందోళన. యాంటీ బయాటిక్స్ రెసిస్టెన్స్ వస్తే కష్టం యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ అనేది బాక్టీరియా మార్పులు చెందినప్పుడు, మందుల ప్రభావాలకు ఇమ్యూన్‌గా మారినప్పుడు జరుగుతుంది. దీనివల్ల ఇతరత్రా వ్యాధులు సంక్రమించిన చికిత్స చేయడం కష్టం అవుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు తక్కువగా ఉండటం వల్ల యాంటీబయాటిక్స్ తో సొంత వైద్యం చేసుకుంటున్నారు. ప్రజలు తరచుగా డాక్టర్‌ను సంప్రదించకుండా స్థానిక దుకాణాల నుండి ఈ మందులను కొనుగోలుచేసి వాడడం కారణంగా భవిష్యత్తులో అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. 4 యాంటీ బయాటిక్స్ వల్ల మనకు తెలీకుండానే సైడ్ ఎఫెక్ట్స్ యాంటీ బయాటిక్స్ దుర్వినియోగం వ్యక్తులను మాత్రమే ప్రభావితం చేయదు, ఇది ప్రజా ఆరోగ్యానికి విస్తృతమైన ప్రభావాలను కలిగి ఉంటుంది. మనకు తెలియకుండానే మన శరీరంలో వివిధ సైడ్ ఎఫెక్ట్స్ కు యాంటీబయాటిక్స్ కారణమవుతున్నాయి. అందుకే యాంటీబయాటిక్స్ ఎక్కువగా ఉపయోగించడం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా చేయటం బెస్ట్... యాంటీబయాటిక్స్ వినియోగం వల్ల వచ్చే సమస్యలను క్లిష్టంగా మారిన తర్వాత పరిష్కరించడం కష్టమవుతుంది. అందుకే యాంటీబయాటిక్స్ వినియోగం పైన, విక్రయం పై కఠినమైన నియంత్రణలు అవసరం. వైద్యులు, రోగులకు యాంటీబయాటిక్స్ తగిన విధంగా ఉపయోగించకపోవడం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన పెంచాలి. గ్రామీణ ప్రాంతాలలో నేరుగా యాంటీ బయాటిక్స్ కొనుక్కునే విధానాన్ని నియంత్రించాలి. సాధ్యమైనంతవరకు ఆరోగ్య సమస్యలను నాచురల్ గానే తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి.

# నిద్ర లేవగానే ఈ పొరపాట్లు చేయకుండి – ఇక, రోజంతా హ్యాపీనే..!!



ప్రతీ ఒక్కరూ ఉదయం లేవగానే ఉత్సాహంగా ఉండాలని కోరుకుంటారు. ఆ జోష్ రోజంతా టానిక్ లా పని చేస్తుంది. ఉదయం సమయంలో మనం చేసే పనులు శారీరకంగా.. మానసికంగా మన పైన ప్రభావం చూపిస్తాయి. కాగా, ఉదయ లేవగానే కొన్ని పొరపాట్లు చేయవద్దని నిపుణులు సూచనలు చేస్తున్నారు. వీటికి దూరంగా ఉంటే మంచి జీవనశైలి అలవడుతుంది. ఫలితంగా రోజంతా ఉత్సాహంగా ఉండేందుకు మేలు చేస్తుంది. ఉదయం నిద్ర లేచే సమయంలో వెల్లకిలా పడుకొని అదే స్థితిలో లేచి కూర్చొంటారు. దీని కారణంగా కండరాల సమస్య తలెత్తే అవకాశం ఉంది. కుడిపక్కకు నెమ్మదిగా లేవటం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఆపై కాస్త అటూ ఇటూ కదలడం వల్ల రాత్రంతా నిశ్చలంగా ఉన్న శరీర భాగాలకు రక్తప్రసరణ మెరుగవుతుంది. త్వరగానే నిద్ర లేచినా ఆఫీసు టైం వరకు ఏదో ఒక పని చేస్తూ ఆఖరి క్షణాల్లో కంగారుగా రెడీ అవుతుంటారు. అయితే ఇలా చేయడం వల్ల మానసిక ఒత్తిడికి గురవతారని నిపుణులు చెబుతున్నారు. ముందు రోజు రాత్రి సమయంలోనే అన్నీ సిద్ధం చేసుకొని ఉంటే నెక్స్ట్ డే ఉదయం ఎలాంటి టెన్షన్ లేకుండా ప్రశాంతంగా నిద్ర లేవడానికి, పనులు తొందరగా ముగించుకోవడానికి ఆస్కారం ఉంటుంది. టైం లేదంటూ కొందరు బ్రేక్ ఫాస్ట్ ను మానేసి జాబ్ కు వెళ్తారు. బ్రేక్ ఫాస్ట్ మానేస్తే దీని కారణంగా రోగనిరోధక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపడంతో పాటు ఒబెసిటీ, డయాబెటీస్ వంటి సమస్యలు తెచ్చి పెట్టే ప్రమాదం ఉంది. ఉదయం లేవగానే చాలా మంది ఫోన్లో వచ్చే నోటిఫికేషన్లు చెక్ చేసుకోవడం, చాటింగ్ చేయడం, కాల్స్ మాట్లాడడం. కొన్ని కాల్స్ తో ఉదయాన్నే మూడ్ ఆఫ్ అవుతుంది. దీంతో, అత్యవసర కాల్స్, మెసేజెస్?చేసే పనుంటే తప్ప ఉదయం లేవగానే మొబైల్స్ జోలికి వెళ్లకపోవడం మంచిదని చెబుతున్నారు. ఉదయాన్నే చేసే వ్యాయామం రోజంతటికీ కావాల్సిన శక్తిని, ఉత్సాహాన్ని అందిస్తుంది. ఒకేసారి ఎక్కువ బరువులెత్తడం, కఠినమైన వ్యాయామాలు చేయడం వంటివి చేయొద్దని సూచిస్తున్నారు. అందుకు బదులు నెమ్మదిగా కదిలించే ప్రయత్నం చేయాలని, ఇందుకోసం వ్యాయామానికి ముందు కాసేపు వార్మప్ చేయడం, యోగా, ధ్యానం వంటివి చేయడం మంచిది. దీంతో కండరాలు రిలాక్స్ అయ్యే అవకాశం ఉంటుందని, ఆపై అసలైన వ్యాయామ రోటీన్?ని పాటించేయచ్చని.. ఇలా ఈ చిన్న పొరపాట్లకు దూరంగా ఉంటే ప్రతీ రోజు ఆరోగ్యంగా.. ఆనందంగా గడిపేయచ్చు.

# కృష్ణాష్టమిని ఎప్పుడు జరుపుకోవాలి: దోసకాయను కోయడ వెనుక ఆచారం ఏంటీ?



ఈ నెల 16వ తేదీన కృష్ణ జన్మాష్టమి. పురాణాల ప్రకారం.. శ్రీకృష్ణుని 5,252వ జయంతి. ఈ సందర్భంగా భారత్ తో తో పాటు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఈ పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు, ఉపవాసాలు, భజనలు, దహీ హండి ఉత్సవాలతో ఈ వేడుకలు జరుగుతాయి. 17వ తేదీన నిశిత పూజను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అర్ధరాత్రి దాటిన తరువాత అంటే 12:01 నుండి 12:46 వరకు నిశీత పూజా సమయం. ఈ సమయంలో ప్రార్థనలు చేస్తూ, కీర్తనలు ఆలపిస్తూ శ్రీకృష్ణుడి లీలా విశేషాలను స్మరించుకుంటారు. దహీ హండి వేడుకలు 17న ఉదయం నిర్వహిస్తారు. శ్రీకృష్ణుడు అర్ధరాత్రి జన్మించాడనేది భక్తుల విశ్వాసం. అందుకే- నిశీత పూజా కార్యక్రమాలను జరుపుకొంటారు. ఆ సమయాన్ని అత్యంత పవిత్ర కాలంగా పరిగణిస్తారు. ఈ సమయంలో భక్తులు పాలు, తేనె, పవిత్ర జలాలతో కృష్ణుడిని అభిషేకిస్తారు. హరే కృష్ణ.. మహా మంత్రాన్ని జపిస్తారు. ఈ పండుగను గోకులాష్టమి, కృష్ణాష్టమి, అష్టమి రోహిణి, శ్రీకృష్ణ జయంతి వంటి పేర్లతో జరుపుకొంటారు. భాద్రపద మాసం కృష్ణ పక్షంలో అష్టమి తిథి నాటి అర్ధరాత్రి కృష్ణుడి జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి. జన్మాష్టమిని స్మార్త, వైష్ణవ సంప్రదాయాల్లో రెండు రోజుల పాటు జరుపుకొంటారు. జన్మాష్టమి ఉపవాసం విడిచే పారాన సమయం తిథి, నక్షత్రాల మీద ఆధారపడి ఉంటుంది. శాస్త్ర ప్రకారం- అష్టమి తిథి సూర్యోదయం ముందు ముగుస్తుంది. అందువల్ల 17వ తేదీన తెల్లవారుజామున 6:05 నిమిషాల తర్వాత పారన చేయాల్సి ఉంటుంది. చాలా మంది నిశీత పూజ పూర్తయిన తర్వాత.. అంటే 16వ తేదీన అర్ధారత్రి దాటిన తరువాత 12:46 తర్వాత ఉపవాసం విడుస్తుంటారు. జన్మాష్టమి ఓ పండుగగా మాత్రమే పరిమితం కాలేదు. భగవద్గీతలో శ్రీకృష్ణుడి బోధనలను గుర్తు చేస్తుందీ పర్వదినం. ధర్మం, కర్మ, భక్తి, జ్ఞానం వంటి వివిధ అంశాలపై లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందనే విషయాన్ని పదేపదే గుర్తు చేస్తుంటుంది. ఆధ్యాత్మిక, తాత్విక జ్ఞానాన్ని అలవరచుకోవలని బోధిస్తుంది. జన్మాష్టమి రోజున దోసకాయను కోయడం కొన్ని రాష్ట్రాల్లో ఉన్న సంప్రదాయం. ఇది శ్రీకృష్ణుని జన్మకు ప్రతీకగా భావిస్తారు. అర్ధరాత్రి శ్రీకృష్ణుడు జన్మ సమయంలో దోసకాయను కోస్తారు. దాని విత్తనాలను తీసివేస్తారు. ఇలా చేయడం బొడ్డుతాడును కత్తిరించినట్లుగా భావిస్తారు. దోసకాయ.. బొడ్డుతాడుకు ప్రతీకగా పరిగణిస్తారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. శ్రీ వేంకటేశ్వరస్వామివారిని సాక్షాత్తు ద్వాపరయుగపురుషుడైన శ్రీకృష్ణునిగా స్మరించుకుంటూ ఈ ఉత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తోన్నారు. ' ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి ముఖ మండపంలో రాత్రి 8 నుండి 10 గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా బంగారు సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామివారిని వేంచేపు చేస్తారు. ప్రత్యేక పూజలను నిర్వహిస్తారు. నివేదనలు సమర్పిస్తారు. అలాగే- శ్రీ ఉగ్ర శ్రీనివాసమూర్తికి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేపడతారు. 17వ తేదీన తిరుమలలో ఉట్లోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శ్రీ మలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపైతిరుమాడ వీధులలో విహరిస్తారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని 17న శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జిసేవలైన ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. మిగిలిన ఆర్జిత సేవల్లో ఎటువంటి మార్పు ఉండదు. అవి యధాతథంగా కొనసాగుతాయని టీటీడీ అధికారులు వెల్లడించారు.


# ౧౦రోజుల్లో వీరింటికి వెళ్లి కాలింగ్ బెల్ కొట్టనున్న లక్ష్మీదేవి!




వేద జ్యోతిషశాస్త్రంలో నవగ్రహాలకు ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. అందులో ముఖ్యంగా శుక్రుడికి కూడా ఒక ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. ఆగస్టు 23వ తేదీన శుక్రుడు పుష్య నక్షత్రంలో సంచారం చేస్తాడు. పుష్య నక్షత్రంలో శుక్ర సంచారం కారణంగా కొన్ని రాశుల వారికి శుభ ఫలితాలు వస్తాయి. విలాసాలకు, సంపదలకు అధిపతి అయిన శుక్రుడు పుష్య నక్షత్ర సంచారం చేస్తే ఏ రాశులవారికి కలిసి వస్తుంది అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. కర్కాటక రాశి శుక్రుడి నక్షత్ర సంచారం కారణంగా కర్కాటకరాశి జాతకులు సానుకూల ఫలితాలను పొందుతారు. ఈ సమయంలో కర్కాటకరాశి వారికి కొన్ని శుభవార్తలు అందుతాయి. వీరి ఆర్థిక పరిస్థితుల్లో మెరుగుదల కనిపిస్తుంది. ఈ సమయంలో సంపద స్థాయిలు గణనీయంగా పెరుగుతాయి. సామాజికంగా పేరు ప్రతిష్టలు వస్తాయి. పెళ్ళికాని వారికి వివాహ ప్రతిపాదనలు వస్తాయి. ఉద్యోగం చేసేవారికి పదోన్నతులు వస్తాయి. వ్యాపార విస్తరణకు అవకాశం ఉంటుంది. ఆరోగ్యం బాగుంటుంది. వివిధ సమస్యల నుంచి బయటపడతారు. కన్యారాశి శుక్రుడి నక్షత్ర సంచారం కారణంగా కన్యారాశి జాతకులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ సమయంలో వారి ఆదాయ స్థాయి పెరుగుతుంది. గతంలో పెట్టిన పెట్టుబడి నుండి ఆదాయం వస్తుంది. కొత్త ఒప్పందాల నుండి లాభాలను ఆర్జించవచ్చు. ఈ సమయంలో కొన్ని శుభవార్తలు వింటారు. శుక్ర సంచారం కారణంగా కుటుంబ జీవితంలో సంతోషం ఉంటుంది. శుక్ర సంచారం కారణంగా కన్యా రాశి వారు తమ జీవిత భాగస్వామితో నాణ్యమైన సమయాన్ని గడుపుతారు. తులారాశి శుక్రుడి నక్షత్ర సంచారం కారణంగా తులా రాశి జాతకులు ఎప్పటినుంచో సంపూర్ణంగా ఉన్న పనులను పూర్తిచేస్తారు. ఈ సమయంలో ఉద్యోగులకు పదోన్నతులు వస్తాయి. ఆదాయ స్థాయి పెరుగుతుంది. ఈ సమయంలో ఏ పని చేసిన మంచి ఫలితాలు వస్తాయి. వ్యాపారవేత్తలు నూతన ఒప్పందాలు, భాగస్వామ్యాలను ఈ సమయంలో చేసుకోవచ్చు. కొత్త ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న వారికి ఉద్యోగం వస్తుంది. ఈ సమయంలో మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చు. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టే వారికి ఈ సమయం లాభదాయకంగా ఉంటుంది. పెళ్ళికాని వారు అందరికీ వివాహ ప్రతిపాదనలు వస్తాయి. వ్యక్తిగత జీవితంలో ప్రణాళికలు విజయవంతమవుతాయి. ఆరోగ్యం బాగుంటుంది.



# ధన కేంద్ర రాజయోగంతో ఈ రాశులవారిని నేటి నుంచి తలెత్తి కూడా చూడలేరు!



నవగ్రహాల్లో కీలక గ్రహమైన శుక్రుడు సంపదకు కారకుడు. విలాసవంతమైన జీవితానికి, కళలకు, ఫ్యాషన్ రంగానికి కూడా కారకుడు. జాతకంలో శుక్రుడు బలంగా ఉంటే ఆ జాతకానికి ఆర్థికంగా ఎటువంటి లోటు రాదు. ఈనెల 14వ తేదీన శుక్రుడు, యురేనస్ గ్రహం (ఇంద్రుడు) 45 డిగ్రీల కోణంలో కలుసుకోవడంతో ధన కేంద్ర రాజయోగం ఏర్పడింది. ఇది చాలా శక్తివంతమైన రాజయోగం. అంతేకాదు.. చాలా అరుదుగా ఏర్పడుతుందని పండితులు తెలియజేస్తున్నారు. దీనివల్ల ఏయే రాశులవారికి అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతున్నాయనే విషయాన్ని తెలుసుకుందాం. వృశ్చిక రాశి ఆర్థికంగా లాభాలు కలుగుతాయి. కుటుంబ జీవితం సంతోషంగా గడుస్తుంది. జీవిత భాగస్వామితో అనుబంధం బలపడుతుంది. ప్రేమలో ఉన్నవారు కూడా హ్యాపీగా ఉంటారు. సమాజంలో ఈ రాశివారికి మంచి గౌరవం కలగడంతోపాటు కీర్తి ప్రతిష్టలు కూడా కలుగుతాయి. అనుకున్న ప్రణాళికలన్నీ విజయవంతంగా పూర్తవుతాయి. గతంలో మొదలై నిలిచిపోయిన పెండింగ్ పనులు పూర్తవుతాయి. మనశ్శాంతిగా జీవితాన్ని గడుపుతారు. “సరిగ్గా పదిరోజుల్లో ఏనుగు కుంభస్థలం బద్దలుకొట్టి కుబేరులయ్యే రాశులివేనన్న శుక్రుడు!” కుంభరాశి ధన కేంద్ర రాజయోగంవల్ల ఈ రాశివారు ఊహించనిరీతిలో లాభాలను పొందుతున్నారు. సంపదను కూడబెడతారు. వ్యాపారస్తులు భారీ విజయాలను నమోదు చేస్తారు. కుటుంబ జీవితం చాలా బాగుంటుంది. సమాజంలో ప్రతిష్ఠ పెరుగుతుంది. పేరు ప్రఖ్యాతులు వస్తాయి. ఆర్థికంగా ఒక స్థాయికి చేరుకుంటారు. విద్యారంగంలో ఉన్నవారికి కలిసివస్తుంది. గతంలో కంటే ఇప్పుడు ఆర్థికంగా బలపడతారు. కన్యా రాశి అదృష్టం విపరీతంగా పెరుగుతుంది. దీనివల్ల మంచి ప్రయోజనాలు కలుగుతాయి. కుటుంబ సభ్యులంతా ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆధ్యాత్మికతవైపు మొగ్గుచూపుతారు. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. ఈ రాశివారు విద్యపై ఎక్కువ ఆసక్తి కనపరుస్తారు.




# విదేశాల్లో స్పిరిట్ తొలి షెడ్యూల్



కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలయికలో 'స్పిరిట్' పేరుతో బహుభాషా చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. త్రిప్తి దిమ్రి కథానాయిక. ఈ సినిమా సెప్టెంబరు నెలాఖరున పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. అయితే తొలి షెడ్యూల్ మాత్రం విదేశాల్లో మొదలు కానుందని సమాచారం. దీనికోసం సందీప్ ఇప్పటికే మెక్సికో, ఇండోనేషియా, మలేషియా, బ్యాంకాక్ తదితర దేశాల్లో లొకేషన్లు రెక్కీ చేసి పెట్టుకున్నారు. సినిమాలోని కీలక షెడ్యూల్స్‌ను అక్కడే ప్లాన్ చేస్తున్నట్లు- తెలిసింది. ప్రభాస్ నవంబరు నాటికి సెట్లోకి అడుగు పెట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆయన ఈ భారీ యాక్షన్ ఎంటర్-టైనర్‌లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. సంగీత దర్శకుడు హర్ష వర్ధన్ రామేశ్వర్ ఈ చిత్ర పాటల్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు- తెలిసింది.

# విడుదలకు ముందే కూలీ కలెక్షన్ల రికార్డు




రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో విడుదలవుతున్న చిత్రం 'కూలీ' విడుదలకు ముందే రికార్డులను సొంతం చేసుకుంది. తాజాగా ప్రీ బుకింగ్స్ ఓపెన్ చేయడంతో టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. దీంతో ఓవర్సీస్‌లో రికార్డు నమోదైంది. విడుదలకు రెండు రోజుల ముందే 'కూలీ' రెండు మిలియన్ల క్లబ్‌లో చేరిపోయింది. ప్రీమియర్స్‌లోనే ఈ స్థాయిలో వసూళ్లు సాధించిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. 2016లో రజనీకాంత్ నటించిన 'కబాలి' నార్త్ అమెరికాలో విడుదలకు ముందే 60 వేల డాలర్లు వసూళ్లు చేసిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇప్పుడు మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత ఆయన రికార్డును ఆయనే బ్రేక్ చేశారు. సూపర్‌స్టార్ రికార్డును బ్రేక్ చేయడం మళ్లీ ఆయనకే సాధ్యమని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'కూలీ' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్, సత్యరాజ్, సౌబిన్‌షాహిర్, మహేంద్రన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. తాజాగా విడుదల చేసిన పాటలు, -ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. 'కూలీ'తో లోకేశ్ మరో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించాడంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

# నిరంతరాయంగా కాంతారా-2 చిత్రీకరణ

## కొన్ని ప్రమాదాలు యాధృచ్ఛికమన్న నిర్మాత




కన్నడ మూవీగా విడుదలై పాన్ ఇండియా స్థాయిలో ఆదరణ దక్కించుకున్న చిత్రం 'కాంతారా' ఇప్పుడు ప్రీక్వెల్‌గా రిషబ్‌శెట్టి 'కాంతారా: చాప్టర్1' రూపొందిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. 'కాంతార2' మొదలైనప్పటి నుంచి వరుస ప్రమాదాలు, షూటింగ్‌కు అడ్డంకులు తలెత్తుతున్న సంగతి తెలిసిందే. ఇదేమైనా శాపమా? అంటూ కన్నడ ఇండస్ట్రీలో టాక్ మొదలైంది. దీనిపై చిత్ర నిర్మాత చలువే గౌడ స్పందించారు. సినిమాకు ఏర్పడిన అవరోధాలపై స్పందించారు. సినిమా షూటింగ్ సందర్భంగా దురదృష్టవశాత్తూ చోటు- చేసుకున్న సంఘటనలపై స్పష్టత ఇవ్వాలనుకుంటున్నా. సెట్‌లో ఒకే ఒక అగ్ని ప్రమాదం జరిగింది. మిగిలినవన్నీ సినిమాకు సంబంధం లేనివని అన్నారు. 2024 నవంబరులో కర్ణాటకలోని కొల్లూరు వద్ద జరిగిన ప్రమాదంలో చిత్ర బృందం గాయాలతో బయటపడింది. అలాగే 2025 జనవరిలో సెట్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు- చేసుకుంది. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ఆ తర్వాత ఇటీవల రిషబ్ శెట్టి సహా కొంతమంది టీమ్ సభ్యులు త్రుటిలో పడవ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. కెమెరాలు, ఇతర పరికరాలు నీటిపాల య్యాయి. ము ఎక్కువగా దట్టమైన అటవీ ప్రాంతంలో చిత్రీకరణలు జరిపాం. ఉదయం 4 గంటలకు నిద్రలేచి, 4.30 కల్లా రెడీ అయి, షూటింగ్ స్పాట్‌కు వెళ్లిపోయే వాళ్లం. ఎట్టి పరిస్థితుల్లో ఉదయం 6 గంటలకు చిత్రీకరణ మొదలైపోయేది. 80 శాతం సినిమాను నిజమైన ప్రదేశాల్లోనే తెరకెక్కించాం. ఆ షూటింగ్ లొకేషన్స్ అన్నీ నగరానికి వందల కిలో మీటర్ల దూరంలో ఉన్నాయి. దీనికి తోడు వాతావరణం ఇబ్బంది పెడుతూనే ఉండేది. సమయం వృథా కాకూడదని కొన్ని యాక్షన్ సీక్వెన్స్‌ను వర్షంలోనే తీశాం. వివిధ కారణాల వల్ల షూటింగ్ ఆలస్యమవుతుంటే ఎవరికైనా కోపం వస్తుంది. అయితే, దీనికి ఎవరో ఒకరిని బాధ్యులను చేయలేం. కానీ, వచ్చి ఫుటేజ్ చూసిన తర్వాత మేము సమయాన్ని వృథా చేయలేదని పించిందని అన్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ అక్టోబరు 2న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది.






# అనుష్క తర్వాత రేసులో సమంత!



'కూలీ' రిలీజ్ తో లోకేష్ కనగరాజ్ ఫ్రీ అయిపోయాడు. తదుపరి కర్తవ్యం ఎల్ సీ యూ నుంచి 'ఖైదీ 2'ని పట్టాలెక్కించడమే. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు బ్యాకెండ్ టీమ్ నిర్వహిస్తోంది. రేపటి నుంచి ఆ పను లు మరింత వేగవంత కానున్నాయి. కార్తీ కూడా వీలైనంత త్వరంగా ఆన్ సెట్స్ లోఉన్న ప్రాజెక్టు పూర్తి చేసి లోకేష్ టీమ్ తో కలవాడినికి రెడీ అవుతున్నాడు. ఈసారి ప్రాజెక్ట్ లోకి లోకేష్ లేడీ భామల్ని కూడా తెరపైకి తెస్తున్నట్లు ప్రచారంలో ఉంది. ఇప్పటికే ఓ కీలకపాత్రకు స్వీటీ అనుష్క పేరును పరిశీలి స్తున్నట్లు తెరపైకి వచ్చింది.అనుష్క సైతం ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఆమె పాత్ర వివరాలు రివీల్ కాలేదుగానీ లోకీ టీమ్ తో మాత్రం ఇంటరాక్ట్ అవుతున్నట్లు కోలీవుడ్ మీడియాలో బలమైన ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రాజెక్ట్ రేసులోకి సమంత పేరు తెరపైకి వస్తోంది. సమంతను కూడా ఓ కీలక పాత్రకు పరిశీలిస్తున్నట్లు వినిపిస్తుంది. మరి సమంత రోల్ సపరేటా? ఒకే పాత్ర కోసం అనుష్క, సమంత పేర్లు పరిశీలిస్తున్నారా? అన్నది తేలాల్సిన అంశం. ఎల్ సీ యూ నుంచి రిలీజ్ అయిన ఖైదీ, విక్రమ్ లో లేడీ భామలు ఎక్కడా కనిపించలేదు.అందులో కథ అంతా మేల్ పాత్రల చుట్టూనే నడిపించాడు లోకీ. పాటలకు ఛాన్స్ తీసుకోలేదు. స్టోరీ.. ..గ్రి ప్పింగ్ స్ర్కీన్ ప్లేతోనే ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేసాడు. ఈ నేపథ్యంలో ఎల్ సీయూలో అందమైన భామలు యాడ్ అయితే తెర పరిపూర్ణమయ్యేది? అన్న అంశం చర్చకొచ్చింది. ఈ నేపథ్యంలో 'ఖైదీ 2'కి హీరోయిన్ల పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఈ ప్రచారంలో నిజానిజాలు తేలాల్సి ఉంది. సమంత కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**